ANDHRA JYOTI, Vijayawada Regd No H 543

ఉదయం 122194

Telephone: 4343

చందా రేట్లు

	పోస్టు ద్వారా రు. వ. పై.	పోస్టుద్వారా రు. వ. పై
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

"అపర ప్రవరాఖ్యుడు"

పారిస్, నవంబర్ 18— ఇక్కడ ఒక నారింజ పండ్ల వర్తకుడు పోలీసులకు విచిత్రమైన ఫిర్యాదు చేశాడు. ఒక తరుణ గృహిణి రోజూ తన దుకాణం వద్దకు వచ్చి నారింజ పండ్లను అడగకుండా ముద్దు ఇవ్వమని అడుగుతున్నదట. ఆమె వ్యవహారం రోజు రోజుకు శ్రుతి మించుతున్నదని, ఆమె బారినుంచి తనను రక్షించవలసిందని అతడు పోలీసులకు మొరపెట్టుకున్నాడు.

సంపుటి 7 :: సంచిక 138 | విజయవాడ, నవంబర్ 19, 1966 శనివారం | 6 పేజీలు :: 10 పైసలు

పారిశ్రామిక రంగంలో రాష్ట్రాల మధ్య వ్యత్యాసాల పరిశీలన

ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి

ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనలో ఆలస్యం జరిగినా నిస్పృహ చెంద నవసరంలేదని వివరణ

అవిశ్వాస తీర్మానానికి అసెంబ్లీ తిరస్కృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 18—

వివిధ రాష్ట్రాలలో పరిశ్రమల స్థాపనలో ఏర్పడుతున్న ప్రాంతీయ అసమానతలను గురించి పరిశీలన జరపడానికై ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు కేంద్రప్రభుత్వానికి సూచించారు.

ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై ప్రతిపక్షాలవారు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై అసెంబ్లీలో జరిగిన చర్చలకు ఆయన సమాధానమిస్తూ రాష్ట్ర నాయకులు, కేంద్రప్రభుత్వం ప్రజలను మభ్యపుచ్చుతున్నట్టు ప్రతిపక్షంవారు చేసిన అభియోగాన్ని తీవ్రంగా ఖండించారు.

అవిశ్వాస తీర్మానాన్ని సభవారు త్రోసిపుచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ, ప్రాంతీయ అసమానతలవల్లనే వేర్పాటు ఇష్టపడుతూ ఏర్పడుతున్నారు. ఇలాంటి సమస్యలకు ఆర్థిక సమస్యలతోనే ఈ అసంతృప్తి ఉత్పన్నం అగలదని అయన హెచ్చరించారు.

బాలా కాకంగా ఆంధ్రరాష్ట్రంవల్ల కేంద్ర ప్రభుత్వం పరిశ్రమల్లో తన ప్రేమ చూపుతున్నదని, పరిశ్రమల స్థాపనలోను. ఇతర విషయాలలోను ఆంధ్రుల కోర్కెలను నెరవేర్చడం లేదని అన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో నిస్పృహ చెందకపోవడం లేదని. కేంద్రం న్యాయం చేయగలదని అయన అన్నారు.

అయితే, కొంత ఆలస్యం కావచ్చునని, కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనవలసివస్తుందని అయన చెబుతూ, రాష్ట్రాలమధ్య పోటీ పెట్టడం కాదనిశ్చయ అవలంబించుకొనదోడన్నారు.

ఆంధ్రులు కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి యత్నిస్తున్నట్టు కొందరంటున్నారని ముఖ్యమంత్రి చెబుతూ, ఇలా అనడం తగదన్నారు.

ఆంధ్రులకు జాతీయభావాలు హెచ్చుగలవని, దేశభక్తి కూడా హెచ్చుగలదని అయన చెబుతూ, భాషాసమస్యపై జరిగిన ఆందోళనలో తెలుగువారు పాల్గొనలేదన్న విషయాన్ని ఉదహరించారు.

ఉక్కు ఫ్యాక్టరీ సమస్య విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెస్తే ఎత్తుగడలను ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్నదని కొన్ని పత్రికలలో తీవ్రవిమర్శలు కావస్తున్నవని చెబుతూ ఎవరు ముఖ్యమంత్రి అయినా రాష్ట్ర పురోభివృద్ధి సాధనకు కృషిచేయడం అయన విధ్యుక్త ధర్మమని, అంతేగాని వ్యక్తిగతంగా కీర్తి, ప్రతిష్ఠలకు తానేమి చేయలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పష్టం చేశారు.

ఎవరైనా మరొక విధంగా భావిస్తే సంతుచిత మన స్వత్వం కలవారని మాత్రమే చెప్పగలమని అయన అన్నారు.

"త్యాగంలో కాంగ్రెసు సభ్యులు ఎవరికీ తీసిపోరు"

త్యాగం చేయడంలో కాంగ్రెసు వాదులు ఎవరికీ తీసిపోరని తమ స్థానాలను అంటిపెట్టుకొని వుండాలన్న ఆశాంక్ష వారికి లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో ఆంధ్రప్రదేశ్ అన్యాయం జరిగిందన్న వాదనతో తాను ఏకీభవిస్తున్నానని చెబుతూ అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన వారు గొప్ప ఓర్పుతో వ్యవహరించవలసి వున్నదని అయన అన్నారు. ప్రజలవారు మరో విధంగా అర్థం చేసికొంటే పరిశ్రమలు పెట్టలేనప్పుడు తాను భరించవలసి వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రధాని లేఖ

ఆ తర్వాత శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రధాని ఇందిరా గాంధీకి రాసిన లేఖను గురించి ప్రస్తావిస్తూ ఆంధ్రుల కోర్కెకు తాను సుముఖంగా సమాధానమిస్తున్నానని, ఈ విషయాన్ని గురించి సత్వరమే పరిశీలించడానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని ఆమె తనకు తెలియచేసినట్టు వెల్లడించారు.

ఈ లేఖ అందిన తర్వాతనే నిరాహారదీక్ష విరమించవలసిందిగా తాను శ్రీ అమృతరావును కోరానని, అయితే అందుకు అయన అంగీకరించలేదని ముఖ్యమంత్రి చెప్పారు.

ఉపసంఘం నివేదికనుగురించి పత్రికలలో వార్తలు వచ్చిన తర్వాతనే శ్రీ అమృతరావు నిరాహారదీక్ష విరమించారని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం పునరాలోచిస్తున్నదో లేదో తనకు తెలియదని, ఎవరి వత్తిడికి లొంగిపోరాదని కేంద్రం భావించినదో తనకు తెలియదని అయన అన్నారు. అలాగాని పక్షంలో ఉపసంఘం నివేదికలోని "మిస్టేక్" ఏమిటో తనకు అవగాహన కావడంలేదని అయన అన్నారు.

ప్రతిపక్షాలకు విజ్ఞప్తి

అసలు విషయం అనవసరంగానైనా బయటపడుతుందని, అందువల్ల ఒకరు మరొకరిని మోసగించారని భావించడం పొరపాటని అయన అన్నారు. ప్రతిపక్షాలు ఉద్రేకానికి లోనుకాకుండా నిహేతుకంగా, రాజకీయజ్ఞానంతో వ్యవహరించాలని అయన అన్నారు. రాష్ట్రంలో వున్న స్థిరతను భగ్నం చేయాలన్న వారి రాయలలోకి ఇష్టపూర్వకంగాగాని,

(మిగతా 4 వ పేజీలో)

రాష్ట్ర శాసనసభలో వీడియోలు దృశ్యాలు

హైదరాబాద్, నవంబర్ 18— రాష్ట్ర శాసన సభ ప్రస్తుత సమావేశం ఇంకా నాల్గురోజులు కొనసాగనున్నా నేడు "వీడియోలు" దృశ్యాలు కన్పించాయి.

ప్రతిపక్ష సభ్యుల మూకుమ్మడి రాజీనామా ఇవ్వడానికి నిర్ణయించడం స్పీకర్ శ్రీ వి. వి. సుబ్బారెడ్డిని అభినందిస్తూ ప్రసంగించడం పల్లా నాయకుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి తర్వాత స్పీకర్ ప్రతిపక్ష సభ్యుల పక్ష కార్యక్రమాల నిర్వహణలో ఇంతకాలంగా చూపిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.



"ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం చేతుల్లో తీవ్ర అవమానం జరిగింది"

అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో శ్రీ తెన్నేటి నిశిత విమర్శ

ప్రతిపక్ష సభ్యులతోపాటు కాంగ్రెసువారు కూడా రాజీనామా చేయాలని అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 18—

అధికారపు మత్తులో ఉన్నవారికి ఆలోచించేశక్తి, యదార్థాలను గ్రహించేనేర్పు తగ్గడం సహజమని, ప్రతిపక్షాలు ప్రజాహృదయ స్పందనను గ్రహించగలవని, ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో ఆంధ్రులకు జరిగిన అన్యాయానికి, అవమానానికి నిరసనగా అధికారంలో ఉన్న కాంగ్రెసు సభ్యులు కూడా ప్రతిపక్షాలవారితోపాటు రాజీనామా ఇవ్వాలని నేడు శాసనసభలో జరిగిన చర్చలో శ్రీ తెన్నేటి విశ్వనాథం కోరారు.

చర్చలో శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ, ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో ఆంధ్రులకు అన్యాయం, అవమానం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులంతా మూకుమ్మడిగా రాజీనామాలు యిస్తున్నారని, ప్రభుత్వం, కాంగ్రెసు సభ్యులు కూడా రాజీనామాలు యివ్వాలని అయన అన్నారు.

ఆవేదనతో నిండిన శ్రీ విశ్వనాథంగారి సుదీర్ఘ ఉపన్యాసాన్ని సభ్యులంతా శ్రద్ధతో విని హర్షధ్వానాలు చేశారు.

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినా, జాతికి దారిద్ర్యం పట్టుకున్నదని, జాతి ఋణగ్రస్తమైనదని శ్రీ విశ్వనాథం అన్నారు.

1942 లో క్విట్ ఇండియా ఉద్యమం వలె ఆందోళన ఉద్యమం పెద్ద ఎత్తున కొనసాగినదని అయన అన్నారు.

గాంధీజీ చేయమంటే క్విట్ ఇండియా ఉద్యమం జరగలేదని ప్రజలే ఆ ఉద్యమాన్ని నడిపించారని, అదేవిధంగా ప్రతిపక్షాలు ప్రోత్సహించితే ఆంధ్రలో సహాయనిరాకరణ ప్రజ్వరిల్లలేదని శ్రీ విశ్వనాథం అన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీకోసం మాత్రం ఆంధ్ర ప్రజల ఆందోళన ఉద్యమం సాగించలేదని, ఇంతవరకు ఆంధ్రకు జరిగిన అన్యాయాలు, క్రమాలకు నిరసనగా ఈ రాష్ట్రంలో ఉద్యమం సాగినదని అయన అన్నారు.

(మిగతా 4 వ పేజీలో)

శ్రీ వై. బి. చవాన్ హోంశాఖ మంత్రిత్వాన్ని స్వీకరించిన తర్వాత దేశంలో అల్లర్లు, ఆందోళనలు తగ్గుముఖం పట్టిన సూచన కానవస్తున్నది.

పటౌడీ నవాబు

బొంబాయి, నవంబరు 18— వెస్టు ఇండీస్, ఇండియాల మధ్య జరగనున్న క్రికెట్ టెస్టు పోటీలలో భారత జట్టు నాయకుడుగా పటౌడీ నవాబును నియమించారు.

ఢిల్లీలో శాంతి భద్రతల పరిరక్షణ చర్యలు

విద్యార్థుల ప్రదర్శన జరగలేదని వార్త

ఐదుగురు విద్యార్థులు, 11 మంది ఎస్.ఎస్.పి. సభ్యుల అరెస్టు

న్యూఢిల్లీ, నవంబర్ 18—

నేడు ఢిల్లీలో విద్యార్థుల ప్రదర్శనలు గాని అవాంఛనీయ సంఘటనలు గాని ఏమీ జరగలేదు. పార్లమెంటు భవనం ముందు అయిదుగురు విద్యార్థులు, ఎస్. ఎస్. పి సభ్యులు 11 మందిని ఒక మహిళతో సహా అరెస్టు చేయడం జరిగింది. వీరు నిషేధాజ్ఞలను ఉల్లంఘించారు.

విద్యార్థులు ఎస్. ఎస్. పి, సభ్యులుగాక మరో 29 మందిని పోలీసులు అరెస్టుచేశారని తెలుస్తున్నది.

నగర రవాణా బస్సులు క్యాంప్ ప్రాంతంలో నేమ నడవలేదు. ఎప్పటికప్పుడు శాంతి భద్రతల పరిస్థితి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎ. ఎన్. ఝా జిల్లా మెజిస్ట్రేటు బి. ఎన్. టాండన్‌కు తెలియచేశారు.

వచ్చి పోయే బస్సులు, రైళ్లు సి ని మా హాళ్ళ వద్ద అనుమానితులను పోలీసులు తనిఖీ చేశారు.

గోవధను నిషేధించాలని నినాదాలు చేసిన 45 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

పార్లమెంటు భవనం వద్ద కేంద్ర రిజర్వు పోలీసులు, ఢిల్లీ పోలీసులు కాపలా వున్నారు.

ఆల్ ఇండియా రేడియో, ప్రెస్ ఇన్ పర్మేషన్ బ్యూరో భవనం వద్ద ఇతర కీలకమైన ప్రాంతాలలోను పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

కానాట్‌ప్లేస్, పార్లమెంటు వీధి, టాండీ చౌక్, అజ్మీర్ గేట్, ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రాంతంలో సాయుధ పోలీసుల గస్తీ ఏర్పాటు చేశారు.

ఢిల్లీ విశ్వవిద్యాలయం ఆవరణ నిర్మానుష్యంగా వున్నదట. విశ్వవిద్యాలయానికి వెళ్ళే వరకు దాదాపు వెంట పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు గైకొన్నారు.

ఢిల్లీలోని దుకాణాలు మామూలుగా తెరిచారు. వాణిజ్య వ్యవహారాలు యథావిధిగా జరుగుతున్నాయి.

పొగాకులు — క్రమమగు పద్ధతిలో పూర్తిగా పదును పరచబడి, సున్నితమైన రుచితో బంగారు రంగుగల శ్రేష్ఠమగు, మేలైన వర్జీనియా పొగాకు ఆకులు.

మిశ్రమము — చక్కటి సువాసన, ఉత్తమమైన రుచి వచ్చుటకు నిపుణులచేత సరియైన పాళ్లలో, సరియైన పొగాకుల మిశ్రమము.

ఘాటుతనము — ఎంతో ఘాటుగా కాకుండా, ఎంతో సున్నితంగా కాకుండా, కాల్చుటకు చాలా మంది తమ సంతృప్తి కొరకు కోరే, సరియైన ఘాటుతనము.

ప్యాకింగ్ — మీ సంతృప్తికొరకై, పూర్తిగా తాజాదనాన్ని, సువాసనను నిలబెట్టుటకు ఆకర్షణీయమగు, ఆధునికమైన ప్యాకింగ్.

పనామా



భారత దేశమందు అత్యధిక పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి-పి.

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నుంచి ఒక్కుమ్మడిగా 67 మంది ప్రతిపక్ష సభ్యుల రాజీనామాలు

ఉక్కు ఫ్యాక్టరీ సమస్య పట్ల కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 18—

ఉక్కు ఫ్యాక్టరీని సాధించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "విఫలమైనందుకు" కేంద్ర ప్రభుత్వం మనలను "అపమార్గాన్ని" పట్టిస్తున్నందుకు నిరసనగా నేడు అసెంబ్లీలోని 67 మంది ప్రతిపక్ష సభ్యులు తమ సభ్యత్వాలకు రాజీనామాలు చేశారు.

మరి ఆరుగురు స్వతంత్ర పార్టీ సభ్యులు ఒక తమ్యూనను సభ్యుడు సమయానికి సభలో లేనందున వారి రాజీనామా లేఖను తర్వాత స్పీకర్‌కు అందజేయ నున్నట్టు ఆ పార్టీ నాయకులు తెలిపారు.

ఒక సమస్య పై ప్రతిపక్ష సభ్యులంతా మూకుమ్మడిగా రాజీనామాలు చేయడం అసెంబ్లీ చరిత్రలో ఇదే ప్రథమం.

ఈ రాజీనామాలను గురించి రేపు సభకు ప్రకటించగలమని స్పీకర్ అన్నారు.

నేడు సభలో ఏకైక పార్టీ నాయకుడు ప్రసంగిస్తూ సభా కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించినందుకు, స్పీకర్‌ను అభినందించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, పార్టీభేదాలు, అభిప్రాయభేదాలు వున్నా వ్యక్తిగతంగా ఒకరి నొకరు గౌరవిస్తూ ప్రతిపక్ష సభ్యులు ఇంతకాలంగా అందజేసిన సహకారాన్ని అభినందించారు.

స్పీకరు కూడా ప్రతిపక్ష పక్షాన్ని అభినందించారు.

గోవధ నిషేధం సమస్యపై మరి ఇద్దరి రాజీనామాలు

ప్రతిపక్షాలకు చెందిన 67 మంది శాసన సభ్యులు ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై రాజీనామాలు చేయగా, మరి యిద్దరు సభ్యులు గోవధ నిషేధం సమస్యపై రాజీనామాలు చేశారు.

(మిగతా 4 వ పేజీలో)

లోకంతీరు

"ఎందుకయ్యా! ఆయనమీద రాళ్లు విసురుతున్నావ్!"

"గోహింస పనికిరాదని ఆందోళన, సార్!"

జోర్డాన్‌పై ఇజ్రాయెల్ దాడి: అగ్రరాజ్యాల నిరసన

న్యూయార్క్, నవంబర్ 18— జోర్డాన్ లోని గ్రామప్రాంతాలపై కిందటి ఆదివారం నాడు ఇజ్రాయెల్ సేనల దాడిని మొన్న నాల్గు అగ్ర రాజ్యాలు నిరసించాయి.

జోర్డాన్-ఇజ్రాయెల్ సమస్యపై భద్రతా మండలి అత్యవసర సమావేశం జరిగింది. ఇజ్రాయెల్ దురాక్రమణను అరికట్టడానికి తన పూర్తి అధికారాలను ఉపయోగించాలని భద్రతా మండలికి జోర్డాన్ విజ్ఞప్తి చేసింది.

జోర్డాన్ నుంచి ఇజ్రాయెల్‌పై పెక్కు సార్లు దాడులు జరిగి, ఎంతోకాలం ఓర్చి సహించిన తర్వాతనే తమ ప్రభుత్వం ప్రతీకార చర్యను గైకొన్నట్టు ఇజ్రాయెల్ ప్రతినిధి తెలియజేశారు.

అమెరికా కార్యదర్శి శ్రీ ఆర్థర్ గోల్డ్‌బర్గ్ దాడి దుర్మార్గమైనదని కొనియాడారు.

మరి ఆరుగురు స్వతంత్ర పార్టీ సభ్యులు ఒక తమ్యూనను సభ్యుడు సమయానికి సభలో లేనందున వారి రాజీనామా లేఖను తర్వాత స్పీకర్‌కు అందజేయ నున్నట్టు ఆ పార్టీ నాయకులు తెలిపారు.

ఒక సమస్య పై ప్రతిపక్ష సభ్యులంతా మూకుమ్మడిగా రాజీనామాలు చేయడం అసెంబ్లీ చరిత్రలో ఇదే ప్రథమం.

ఈ రాజీనామాలను గురించి రేపు సభకు ప్రకటించగలమని స్పీకర్ అన్నారు.

నేడు సభలో ఏకైక పార్టీ నాయకుడు ప్రసంగిస్తూ సభా కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించినందుకు, స్పీకర్‌ను అభినందించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి

1966 నవంబర్ 19 శనివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
కార్తీక శుద్ధ సప్తమి
సప్తమి : సా॥ 4.43 శ్రవణం : ఉ॥ 9.00
వర్జ్యం : రా॥ 1.26 నుంచి 3.11 వరకు

1966 నవంబర్ 20 ఆదివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
కార్తీక శుద్ధ అష్టమి
అష్టమి : రా॥ 6.53 దనిష్ఠ : ఉ॥ 11.30
వర్జ్యం : రా॥ 7.34 నుంచి 9.22 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

దేశంలో చట్టాలపట్ల గౌరవం ఎందుకు తగ్గింది?

అన్ని ప్రాంతాలలో, అన్ని వర్గాలలో ప్రభుత్వ శాసనాలపట్ల గౌరవం పూర్తిగా తగ్గిపోయినట్టు ఈనాడు కానవస్తున్నది. వాటి పట్ల ప్రజలకు భక్తి లేదు సరిగదా, భయమైనా లేనట్టు తోస్తున్నది.

ఈ విధంగా ఎందుకు జరిగింది? ఈనాడున్నది ప్రజాస్వామ్య రాజ్యం. నేటి శాసనాలన్నీ మన ప్రతినిధులద్వారా మనం చేసుకొన్నవే. ఏదో పరప్రభుత్వం మనపై వాటిని బలాత్కారంగా ప్రయోగించడం లేదు, అయినా, శాసనాలపట్ల గౌరవభావం ఎందువల్ల తగ్గింది?

ఇది ఆకస్మిక పరిణామమా? ఇది కాకాలిలో క్యేగాల ఫలితమా? లేక పాత, కొత్త కారణాలు ఎన్నెన్నో కూడిరాగా, చివరకి ఈ స్థితికి వచ్చామా?

క్షుణ్ణంగా జాగ్రత్తగా, దీర్ఘంగా ఆలోచన చేస్తే, ప్రభుత్వ శాసనాలపట్ల గౌరవం క్రమంగా తగ్గిపోవడానికి అనేక కారణాలున్నాయన్న, వాటిలో కొన్ని కొత్తవి కాగా, మరి కొన్ని చాలా పురాతనమైనవని ఎవరికైనా తోచక మానదు.

ఇందుకు మాకు తోచిన కారణాలను కొన్నింటిని నేడు మా పాఠకులకు నివేదించుకోగోరుతున్నాము.

1

హిందూసంఘంలో అధికభాగం క్రీస్తు శకం పదకొండవ, పన్నెండవ శతాబ్దాలనాటికే తన రాజకీయ స్వాతంత్ర్యాన్ని కోల్పోయింది. విధి వక్రించినందున తాను పరదాస్యానికి లోనైనా "నా విజేతల సభ్యతకంటె నాది గొప్పది. వారి సంస్కృతి కంటె నాది గొప్పది" అనే విశ్వాసం దానికి పూర్తిగా వుండేది. అందువల్ల తన విజేతలవల్ల హిందూ సంఘానికి లోలోపల న్యూనభావం వుండేది. పరప్రభువులపట్ల వున్న న్యూనభావం సహజంగా వారి శాసనాలకు విస్తరిస్తూ వుండేది.

సమయం చిక్కినప్పుడు, తగు నాయకుడు లభించినప్పుడు అది సాయుధ ప్రతిఘటనకు వెనుకాడేది కాదు. కాని, మొత్తంపై పరప్రభువుల చట్టాలను పాటిస్తూ వుండేది. ఆ పాటించడం కేవలం తనకు తక్షణ ప్రమాదం తప్పిపోగల మేరకే!

పరప్రభుత్వం పట్ల, దాని శాసనాలపట్ల గౌరవ విశ్వాసాలులేని హిందూసంఘం తన శాసనాల ద్వారా—తన ధర్మశాస్త్రాలు, తన ఆచార వ్యవహారాలు, తన సంప్రదాయాలు మొదలైనవాటి ద్వారా—తన జీవితాన్ని కొనసాగించింది. దీనితో ప్రభుత్వ శాసనాల దారి ఒకటి కాగా, సంఘ జీవితం దారి మరొకటి అయిపోయింది. కొన్ని శతాబ్దాలు ఈ విధంగా జరిగేసరికి ప్రభుత్వ శాసనాలపట్ల కాపట్య విద్వేషాలతోపాటు సాంఘికాచార వ్యవహారాలపట్ల భక్తి గౌరవాలు హిందూ ప్రవృత్తిలో ఒక భాగంగా పరిణమించాయి.

హిందూసంఘం తర్వాత మన దేశంలో మహమ్మదీయ సంఘం కూడా సరిగా ఇదే స్థితిలో పడింది. బ్రిటిష్‌వారి పరిపాలనా కాలంలో ఆ సంఘానికి సయితం ప్రభుత్వ శాసనాలపై భక్తిగౌరవాలు లేవు. అవసరమైన మేరకు ఆ చట్టాలను అది పాటించేది; లేక, పాటిస్తున్నట్టు నటించేది.

మేము పేర్కొంటున్న ఈ విషయాలలో ఎంత మాత్రం నిజం వున్నా—చాలా నిజం వున్నదని మా విశ్వాసం—ప్రభుత్వ శాసనాల పట్ల మనకు గౌరవం పోయింది ఈనాడు కాదని, పెక్కు శతాబ్దాల క్రితమే ఆ పని జరిగిందని అంగీకరించవలసి వుంటుంది.

2

దాదాపు ఒక అర్ధశతాబ్దిపాటు మన జాతీయోద్యమ సందర్భంలో ప్రభుత్వాన్ని, దాని శాసనాలను ధిక్కరించడమే నిష్కళంక దేశభక్తి తారాకాణమని మనం ప్రచారం చేశాము. "వందే మాతరం" ఉద్యమంతో ప్రారంభమైన ఈ శాసనధిక్కరణ ప్రచారం సహాయ నిరాకరణ, సత్యాగ్రహోద్యమాల వరకు వచ్చేసరికి, తారావళాన్ని అందుకున్నది.

స్కూళ్ళను కట్టివేయించడం, కోర్టులను నడవనివ్వకపోవడం, బజార్లను బంద్ చేయించడం—ఇవి మన జాతీయోద్యమాల నాయకులు స్వయంగా నిర్దేశించిన కార్యక్రమాలు. పోతే, రైలుస్టేషన్లపై దాడిచేయడం పోస్టాఫీసులను తగలబెట్టడం మొదలైనవి నాయకులు చెప్పకపోయినా ఆనులులోకి వచ్చిన కార్యక్రమాలు.

ఈ పద్ధతుల మంచిచెడ్డలను మేమిక్కడ చర్చించడం లేదు. నాటి మన స్థితిగతుల దృష్ట్యా మరొక విధమైన కార్యక్రమం మన జాతీయ విమోచనానికి తోడ్పడేది కాదన్న వాదాన్ని మేము ఖండించబోవడం లేదు కూడా.

ఇక్కడ మేము చెప్పగోరుతున్నది కేవలం ఈ ఒక్క సంగతి మాత్రమే— ఒక అర్ధశతాబ్దిపాటు శాసనధిక్కారాన్ని మించి దేశభక్తి లేదని నూరిపోసినతర్వాత ప్రభుత్వ శాసనాల పట్ల భక్తి ఎలా నిలుస్తుంది, ఎంతవరకు నిలుస్తుంది?

3

మన దేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత ఎంత శక్తిమంతమైన ప్రభుత్వమైనా, ఎంతటి సమర్థమైన పరిపాలనా యంత్రాంగం వున్నదైనా, అమలు జరపడానికి వీలులేని శాసనాలను కొన్నింటిని చేయడం జరిగింది. తిరిగి నేము ఈ శాసనాల మంచి చెడ్డలను వివరించబోవడం లేదు. నియంతృత్వ పరిపాలన వున్న దేశాల మాట చెప్పలేము గాని, ప్రజాస్వామ్యవ్యవస్థలో ఏప్రభుత్వమైనా సరే పూర్తిగా, సవ్యంగా అమలు జరపజేని శాసనాలను చేయడం జరిగిందని మాత్రమే మా వాదం.

ఇట్టి శాసనాలకు మొదటి ఉదాహరణ మద్యనిషేధం, రెండవది పరకట్న నిషేధం. ఒక్కొక్క ఊళ్ళచెట్టువద్ద, ఒక్కొక్క తాటిచెట్టువద్ద ఒక్కొక్క పోలీసును పెట్టకపోతే, పల్లెపల్లెలో, వాడ వాడలో ఒక పోలీసు దళాన్ని పెట్టకపోతే, మద్యనిషేధాన్ని అమలు జరపడం సాధ్యమా? నీతికి, నిజాయితీకి పేరొందిన ప్రభుత్వ యంత్రాంగం లేనప్పుడు ఇంత కాపుదల పెట్టినా, ఎంతవరకు మద్యనిషేధం సాధ్యమో సందేహమే!

ఇదే విధంగా పరకట్నాలను నిషేధించడం ఎవరికి సాధ్యం? ఎలా సాధ్యం? ఎంతవరకు సాధ్యం? నిషేధ శాసనాన్ని గౌరవించి, లేదా, దానికి భయపడి పరకట్నాన్ని మానుకున్నవారు కోటికి ఒక్కరైనా వున్నారా? ఇదివరలో లగ్నసమయంలో కట్నాలను బహిరంగంగా చదివించేవారు. ఇప్పుడు లగ్నపత్రికలనాడే పుచ్చుకోదలచుకున్న కట్నాలను ప్రయివేటుగా రాబడుతున్నారు. ఇంతే భేదం.

అమలు జరపడానికి వీలులేని ఇట్టి శాసనాలను చేస్తున్నప్పుడు, వాటిని పాటించడం కంటె ఉల్లంఘించడమే అధికంగా జరుగుతున్నట్టు తెలిసికూడా ఏమీ చేయలేక మిన్నకుంటున్నప్పుడు శాసనాలపట్ల భయభక్తులు ఎవరికుంటాయి? మరి శాస్త్రముందుకు వెళ్ళి, "ఎందుకు వుండాలి?" అని ప్రశ్నించవచ్చునేమోకూడా!

అమలుజరపడానికి వీలులేని శాసనాలతోపాటు అమలుజరిపే ఉద్దేశం తమకే నిజంగా లేని కొన్ని శాసనాలను చేయడం కూడా తటస్థించింది. ఇందుకు ఒక ఉదాహరణ భూస్వామ్య సంస్కరణలు. చిత్తశుద్ధితోనే ఈ శాసనాన్ని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు చేసి వుంటే, వాటి ఫలితం దాదాపు నున్నకు నున్నగా, హల్లికి హల్లిగా పరిణమించి వుండేదా! వాటివల్ల ఎందరు భూస్వాముల కమతాలు తగ్గినవి? భూమిలేని వ్యవసాయదారులలో ఎందరికి భూపరతి లభించింది?

4

స్వతంత్ర భారతంలో మంత్రులైనవారు తమ యాజమాన్యాన జరిగిన శాసనాలను కామైనా పూర్తిగా గౌరవించి వుంటే, పరిస్థితి ఎలా వుండేదో! కాని, మంత్రులైనవారిలోనే పెక్కుమంది తాము శాసనానికి అతీతుల మన్న ధోరణితో సంచరించడం లేదా? చట్టానికి, న్యాయానికి వ్యతిరేకంగా తమకు, తమవారికి కావలసిన పనులను చేయించుకొనడంలేదా? మంత్రుల ప్రాపకాన్ని చూచుకుని ఎంత రెంతరో ప్రభుత్వోద్యోగులు సయితం ఇదే విధంగా సంచరించడంలేదా?

దిట్టమైనవారు చట్టాన్ని దాటకుండా "దాగుడుమూతలాడడం" ఈనాడు దేశంలో అన్ని వర్గాలలో ఎంత హెచ్చుగా జరగడంలేదు?

చట్టం అనేది సర్వజనులకు సమానంగా వర్తించాలి. ఒకరికి వర్తించి, మరొకరికి వర్తించనినాడు అన్ని చట్టాలపట్ల అందరికీ గౌరవం తగ్గిపోవడం అతి సహజం కాదా?

ఈనాడు దేశం మొత్తంపై ప్రభుత్వ శాసనాలపట్ల గౌరవం ఇంతగా తగ్గిపోవడానికి మేము చూపుతున్న నాలుగు కారణాలకు తోడుగా మా పాఠకులకు మరి నాలుగు తోచవచ్చు. ఏమైనా, ఒకటి మాత్రం నిశ్చయం. ఇది ఒక్కనాటి పరిణామం కాదు. దీని వేళ్ళు చాలా లోతుకు పాతుకుపోయి వున్నాయి. మంత్రుల ధర్మోపన్యాసాలవల్లనో, శాసన ధిక్కారంపట్ల కఠినవైఖరి వల్లనో ఈ సమస్య పరిష్కారం కాదు.

"నాది ప్రజాస్వామ్య దేశం. దీనిలో ప్రతి శాసనాన్ని నేను నాకోసం చేసుకుంటున్నాను. నా శాసనాలు అందరికీ సమానంగా వర్తిస్తాయి. నా శాసనాన్ని నేను ధిక్కరించుకొనడం నన్ను నేను ధిక్కరించుకొనడమే కాగలదు"— ఇట్టి ప్రగాఢ విశ్వాసాన్ని ప్రతి పౌరునిలోను నెలకొల్పాలి. ఇందుకు మన మనఃప్రవృత్తిలోనే కాక మన సాంఘిక, రాజకీయ, పరిపాలనా వ్యవస్థలలో సయితం విప్లవాత్మకమైన సంస్కరణలు జరగాలి. ఇంతకు తక్కువగా ఏమి జరిగినా ప్రస్తుతపు శోచనీయపు పరిస్థితులు మారవు; మారినా పైపైకి మాత్రమే; బహు కొద్దిగా మాత్రమే!

వార్తల లోని వ్యక్తి

50 వ సంవత్సరంలో అడుగిడుతున్న

శ్రీమతి ఇందిరాగాంధి

ప్రధాని ప్రతిరోజు వార్తలలోకి ఎక్కడం సహజమే. అయితే, నేడు ప్రధాని వార్తలలోకి ఎక్కడం ప్రధానిగా కాదు—నేడు ఆమె 50 వ జన్మదినోత్సవం.

జన్మదినోత్సవాలు జరుపుకొనడంలో తన తండ్రికివున్న ఆసక్తి ఆమెకులేదు. మిత్రులతో కలిసి స్వేచ్ఛగా ఆడుకొనడానికి అవకాశం చిక్కని జవహర్‌కు అలాంటి అవకాశం జన్మదినోత్సవంనాడే లభించేదికాబట్టి సంవత్సరానికి వీలైనన్ని హెచ్చు పార్టీలు పెట్టవలోనని తండ్రిని పీడించేది. తన కుమార్తెపై మోతీలాల్ బాల్యంలో విధించిన ఆంక్షలకట్టడిని తన కుమార్తెపై జవహర్ విడులేసినట్టు చెప్పారు.

స్వేచ్ఛాపూరితమైన వాతావరణంలో పెరగడానికి తండ్రి ఆమెకు కావలసినంత అవకాశమిచ్చాడు. అందువల్లనే ఆమెలో స్వేచ్ఛాప్రియత్వం అధికం. అవసరమైనప్పుడు తండ్రిని సయితం ధిక్కరించగల స్వతంత్ర ప్రవృత్తిని ఆమె సంపాదించుకున్నది.

కుటుంబ పత్రికలందు వెయిటర్ లో నే వివరం చేస్తున్నా, తన కుమార్తె విద్యాభ్యాసానికి మాత్రం శ్రద్ధ గంగాధరాదేవి జవహర్ పట్టువల. అందువల్ల, తన గారాబు బిడ్డ పడుపు బాధ్యతను గురుదేవుడు టాగోర్‌కు జవహర్ అప్పచెప్పగా, శాంతి నికేతన్‌లో విశ్వకవిని పయిటం దిక్కరించగల గుణగణాలను ఆమె సంతరించుకున్నది.

రాజకీయ వాతావరణంలోనే ఆమె జన్మించడంవల్ల రాజకీయాలు ఆమెకు పెన్నుతో పెట్టిన విద్య. అందువల్ల, నెహ్రూ కుమార్తెగానే గాక, "ఇందిరా గాంధి"గానే ఆమె రాజకీయ రంగంలో ప్రవేశించింది. దాదాపు పద్దెనిమిది సంవత్సరాలపాటు స్వతంత్ర భారతదేశ ప్రధానితో పాటు వుండి, అహోరాత్రాలు ఆయన రాజకీయపనుల్లో ఎడుర్కొనే తీరు, పరిష్కరించే పద్ధతులను క్షుణ్ణంగా పరిశీలించడం, ఆయన ఎక్కడికి వెడితే అక్కడికి వెళ్ళి ఆయన కలుసుకున్న రాజనీతిజ్ఞులను, పరిపాలనాధికారులను, మేధావంతులను కూడా కలుసుకుని అవసరాన్ని సంపాదించడం అందరికీ తప్పనిసరియే అవకాశంలేదు.

శ్రీమతి ఇందిర రాజకీయ జీవితంలో ముఖ్యమైనది ప్రారంభమైనది 1955 లో. ఆమె కాంగ్రెసు వర్కింగ్ కమిటీలో సభ్యురాలైనప్పుడే. ఆమె జీవితంలో మరింత ముఖ్యమైనపట్టం 1959 లో కాంగ్రెసు అధ్యక్ష పదవీస్వీకారం. కాంగ్రెసు అధ్యక్షురాలుగా ఆమె కొద్దికాలమే వున్నప్పటికీ, ఆ స్వల్పకాలంలోనే ఆమె ప్రదర్శించిన స్వతంత్రప్రవృత్తి, సాహసధోరణి చెప్పుకోదగినవి.

"టు బి ఆర్ నాట్ టు బి" అన్న సందిగ్ధావస్థ ఆమె తండ్రికి తరచుగా కలిగేది. స్వయంగా నిర్ణయానికి రాగలిగిన శక్తి ఆమెకు వుంది. ఇందుకు నిదర్శనం—1959 లో కేరళలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టడంలోను, విశాల బొంబాయి రాష్ట్రాన్ని మహారాష్ట్ర, గుజరాత్‌లుగా విభజించడంలోను కేంద్ర ప్రభుత్వం డోలాయమాన స్థితిలో వుండగా, అది ఈ సమస్యలపై వత్తిడి నిర్ణయాలకు రావడానికి శ్రీమతి గాంధి చేసిన దోహదమే.

శ్రీ శాస్త్రి మరణానంతరం శ్రీమతి ఇందిరా గాంధి ప్రధాని పదవిని స్వీకరించినప్పుడు ఆమె ఆ బాధ్యతలను ఎంతవరకు నిర్వహించగలదని చాలామంది సందేహించకలేకపోలేదు.

అయితే, తనపై రాజకీయమైన ఒత్తిడులు ఎన్ని వస్తున్నప్పటికీ, ఆహార సమస్య, కాంతి, భద్రతల సమస్య మొదలైనవి తీవ్రరూపం దరిస్తున్నప్పటికీ ఆమె ప్రధానిగా నిబ్బరాన్ని కొనసాగించడం, తన వ్యక్తిత్వాన్ని ప్రదర్శించడం విశేషమేనని చెప్పాలి. ప్రపంచం మొత్తంలోనే పెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఆమె మొదటి మహిళా ప్రధాని అన్న విషయం జ్ఞాపకం చేసుకున్నప్పుడు, ఆమె ఎదుర్కొన్న సంక్లిష్టమైన సమస్యల తీవ్రతను అంచనావేసినప్పుడు అని ఆమె శక్తిసామర్థ్యాలకు క్రమంగానే పరిణమించగలవనడంలో సందేహం లేదు.

తండ్రివలె ఆమెకు కూడా చిత్రకళపై, అయితే, ఆయనకు వచ్చినంత త్వరగా ఈమెకు ఆగ్రహం రాదు. ఆయనవలె ఈమె సంపూర్ణమైన ఆదర్శవాదికాదు. అకాశంలో విహరించదు. ఈమె ఆదర్శవాదంలో వాస్తవికత కూడా మిళితం.

అయితే, ఇందిర ఏమి సాధించిందని ప్రశ్న రావచ్చు. పద్దెనిమిది సంవత్సరాలు అధికారంలో వున్నవారు సాధించలేని వాటిని అధికారంలోకి వచ్చి పదిహేనేళ్ళు మాత్రమైనా కాని శ్రీమతిఇందిరాగాంధి సాధించలేదనడం హాస్యాస్పదమే కాగలదు.

సమస్యలను పరిష్కరించ వలసివున్నూనిక, వాటిని పరిష్కరించదగిన సామర్థ్యం, చిత్తశుద్ధి ఆమెకు వున్నాయి. ప్రధానిగా ఆమె పరిణతగా కాలూనగలిగినప్పుడు ఆమె తన శక్తి సామర్థ్యాలను ఇప్పటికంటె ప్రస్ఫుటంగా ప్రదర్శించగలదని చెప్పవచ్చు.

—టి

ఇందిరాగాంధి, సందాల కలతలకు కారణాలు

దేశం ఎక్కడికి పోతున్నది? ఇందిర మంత్రివర్గం ప్రవర్తనలో ఇండియా స్థాయిని కించపరచడం లేదా?

—ఈ ప్రశ్నలు చాలా మందికి ప్రస్ఫురిస్తున్నాయి. కిందటివారం ఢిల్లీలో జరిగిన "రాజకీయ నాటకం" మన రాజకీయ పరిస్థితికి ఒక దర్పణం వంటిది.

ఇందిర మంత్రి వర్గంనుంచి సందా నిష్క్రమణ అప్రతిష్ఠాకరమనడంలో సందేహంలేదు. లీడర్‌గా శ్రీమతి ఇందిరా గాంధి పేరు కూడా కొంత వరకు దెబ్బతిన్నదనడం సమ్యక్కు. నిజానికి, సందాను, ఇందిరను దురదృష్ట దేవత వెన్నాడింది. హోం మంత్రిగా శ్రీ సందా నిర్వహించిన కార్యక్రమాలు ఫలితమివ్వలేదు. అలాగే ప్రధానిగా శ్రీమతి ఇందిర తీసుకున్న చర్యలేవీ సత్ఫలితాలివ్వలేదు. పదవీ విరమణ చేస్తూ శ్రీ సందా చేసిన ప్రకటన నిర్వంసకశక్తుల చేతిలో ఒక బాంబుగా వుపయోగపడవచ్చు. కిందటి వారం జరిగిన సంఘటనలవల్ల కాంగ్రెసుకు వచ్చే ఎన్నికలలో కూడా సీట్లు నష్టంతప్పదని సీనియర్ కాంగ్రెసు నాయకులు అంచనా వేస్తున్నారు.

రాజ్యాంగ నిబంధనల వందనే నిందిస్తున్నాడు, శ్రీ సందా ఎప్పుడో రాజీనామా చేసివుండవలసిందని వాదు. అంటున్నారు. తాను హోం శాఖకు అక్కరలేకపోయినప్పుడు వెంటనే రాజీనామా చేయవలసిందిగా ఆయనను అత్మగౌరవం ప్రేరేపించి వుండవలసిందని వాదు అంటున్నారు. శాంతిభద్రతలకు సంబంధించిన ముఖ్యమైన విషయాలను ఆయన నుంచి ప్రధాని తొలగించినప్పుడు తన ఉద్యోగులు ఉత్తరువులను తన నుంచి కాక, జైనుల్‌లాల్ పాఠి నుంచి తీసుకుంటున్నారని శ్రీ సందా గ్రహించివుండవలసింది.

పోనీ, హోం శాఖ కార్యదర్శి తనతో సహకరించడంలేదనే అనుమానున్నప్పటికీ, ఆ పరిస్థితిని ఆయన మరొక రకంగా ఎదుర్కొని వుండవలసింది. ఒక మంత్రి ఇతర శక్తిహీనమగా వుంటాడంటే, మంత్రివర్గంలోని శ్రీ సందా సహచరుడు లెక్కలు సవ్యమంటే, వాస్తవమేమంటే, తుర్పు జిల్లాకైన హోమ్ మంత్రిగా వుండడానికి ఆయనే అంగీకరించారన్న మాట.

సందా బాధ్యతలేదా?

పోతే, దేశంలోని సాంఘిక, ఆర్థికవ్యవస్థితుల గురించి శ్రీ సందా చేసిన విమర్శలను కూడా ఎవ్వరు ఆమోదించడంలేదు. కాంగ్రెసు ప్రభుత్వ ఆర్థిక, సాంఘిక విధానాలను నెహ్రూతో కలిసి సందా రూపొందించారు. మొత్తంమీద ఆయన 29 సంవత్సరాలపాటు ప్రభుత్వాధికారంలో వున్నారు. అంటే ఇది ఒక సివిల్ ఉద్యోగి సర్వీసుతో పోల్చదగు కాలమన్నమాట. మరి, ఇంత కాలంలోను ఆయన ఎన్నడూ అసంతృప్తివల్ల రాజీనామా చేస్తానలేదు.

నెహ్రూ హయాంలోను, ఇందిరా గాంధి హయాంలోను సందా రాజకీయంగా మంచి పదవుల లిలో వున్నారు.

మాజీ ప్రధానిగా లాల్ బహదూర్ మంత్రివర్గంలో తనకు రెండవస్థానం కావాలన్న శ్రీ సందా వాదాన్ని శ్రీమతి ఇందిర సమర్థించింది. అలాగే శ్రీ శాస్త్రి మరణించినప్పుడు, ఎన్నో ఎన్నికల వరకు—పార్టీ ఒప్పుకుంటే— శ్రీ సందా ప్రధానిగా వుండడానికి తనకు అర్హతకంటె లేదని కూడా ఆమె మొదట్లో అన్నది. నిజానికి, మొరార్జీ వ్యతిరేక వర్గానికి ఆయన నాయకుడుగా దూసుకొచ్చాడు.

స్పర్థలకు కారణాలు

మరి, ఇందిరకు, సందాకు మధ్య కలతలు రేగడానికి కారణమేమిటి? శ్రీమతి ఇందిర అంతరంగిక సలహాదార్లు శ్రీ సందాపై ఆమెకు చాడీలు చెప్పినట్టు ఊహించవచ్చు. శ్రీ సందా మూడవ పార్టీ ప్రధాని అవుతారని ఆయన వ్యతిరేకులు ఆయనకు చెప్పినట్టు వీరు ఇందిరకు నివేదించారట. శ్రీ సందా రెండు నాళ్ళాల ధోరణితో వ్యవహరిస్తున్నారని, ఒక ప్రక్క కాంగ్రెసు సిద్ధాంతాలపట్ల విశ్వాసం ప్రకటిస్తూ ఆయన హిందూమత తత్వవాదుల పట్ల సానుభూతిని ప్రదర్శిస్తున్నారని, మంత్రులను సమర్థించే వారికి ఆయన ఊతమిస్తున్నారని వీరు ప్రధానికి చెప్పారు. శ్రీ సందా ప్రధానితో సహా తన సహచర మంత్రులందరికీ సందా దించిన ఆరోపణ పత్రాలను తయారు చేసి పెట్టారని చాలా కాలం కిందటనే ఆరోపించబడింది.

ఆమె కూడా సర్దార్ పటేల్ అంతటి ఘాదీని ఎంచుకోడానికి శ్రీ సందా హోమ్ శాఖను వుపయోగించుకుంటున్నారని, ఎంత గొప్పవాడైనా అవినీతిపరుని తాను సహించనని అనించుకోవాలని ఆయన ప్రయత్నిస్తున్నారని, హిందూ మత తత్వాన్ని ప్రోత్సహిస్తున్నారని కూడా ఆయనపై ఆరోపించబడింది.

ఆరోపణం పట్టకూడదేగాని—అంతులేని శ్రీ మనస్సులో—ఇక ఏది చేసినా అది తీవ్రరూపం దరిస్తూ వుంటుంది. ఆర్. ఎస్. ఎస్. మన ఆయన సాంఘిక సంస్థగా ప్రకటించి, ప్రభుత్వోద్యోగులు దానిలో చేరడానికి దోహద మిచ్చారని మరొక ఆరోపణ, తాను గోవధను నిషేధించే బిల్లు ప్రధానిపై ఒత్తిడి తీసుకు రావనినిదిగా ఆయన సాధువులకు సంతోషిస్తారని కూడా వదంతి.

ఢిల్లీ డైరీ
—శ్రీ దుర్గాదాస్

యోగించుకుంటున్నారని, ఎంత గొప్పవాడైనా అవినీతిపరుని తాను సహించనని అనించుకోవాలని ఆయన ప్రయత్నిస్తున్నారని, హిందూ మత తత్వాన్ని ప్రోత్సహిస్తున్నారని కూడా ఆయనపై ఆరోపించబడింది.

ఆరోపణం పట్టకూడదేగాని—అంతులేని శ్రీ మనస్సులో—ఇక ఏది చేసినా అది తీవ్రరూపం దరిస్తూ వుంటుంది. ఆర్. ఎస్. ఎస్. మన ఆయన సాంఘిక సంస్థగా ప్రకటించి, ప్రభుత్వోద్యోగులు దానిలో చేరడానికి దోహద మిచ్చారని మరొక ఆరోపణ, తాను గోవధను నిషేధించే బిల్లు ప్రధానిపై ఒత్తిడి తీసుకు రావనినిదిగా ఆయన సాధువులకు సంతోషిస్తారని కూడా వదంతి.

కాగా, ఢిల్లీ కల్లోలానికి ముందే శ్రీ సందాను తొలగించాలన్న నిర్ణయానికి ప్రధాని వచ్చారన్నది నమ్మశక్యం. కాకపోతే, ఢిల్లీ కల్లోలం అందుకు తక్షణ కారణమైంది. అంతే. శ్రీ సమరాయ్ షా, శ్రీ కదీన్‌భాయిలను మంత్రివర్గం నుంచి తొలగించదలచినట్టు శ్రీమతి గాంధి వారికి చెప్పినదంటే, శ్రీ సందా రాజీనామాను మరొక "కాసు రాజ్ వత్తిడి"గా వుపయోగించుకోవాలని ఆమె యత్నించిందన్నమాట.

కిందటి వారం రాజకీయ నాటకం పలితాలు వ్యక్తులపై ఎలా వున్నప్పటికీ, రాజధానిలోను, దేశంలోను శాంతిభద్రతల పరిరక్షణ సమస్య తీవ్రతరమైనట్టు కనిపిస్తున్నది.

సర్దార్ పటేల్ పెట్టిన ఒరవడి

పార్లమెంటు తనవానికి మైనారిటీ వల సమావేశాలుగాని, ప్రదర్శనాలుగాని జరగరాదన్న ఒక నిబంధనను సర్దార్ పటేల్ ప్రవేశపెట్టారు. బ్రిటిష్ పార్లమెంటు విషయంలో ఈ నిబంధన అమలులో వుంది. ఈ నిబంధనను అన్ని పార్టీలు ఒక సంప్రదాయంగా ఆమోదించాలని ఆయన వుద్దేశ్యం. కాని, పటేల్‌తర్వాత వచ్చినవారు దీన్ని అంతగా పరిగణించలేదు. అందువల్ల పార్లమెంటు సమావేశాలలో వున్నప్పుడు ప్రదర్శనలు జరగడం ఇప్పుడు మామూలైపోయింది.

ఢిల్లీ పరిపాలన ప్రధాన కార్యాలయం అయిదేళ్ళు పనిచేసిన జిల్లా మేజిస్ట్రేట్‌లతో అన్నగింపబడిన నిబంధనను సయితం ప్రభుత్వం పాటించలేదు. లోగడ కాకాసింగ్ లక్షమంది అకాలీ ప్రదర్శకులతో ఢిల్లీలో ప్రవేశించ దలచినప్పుడు, శ్రీ ఎన్. సి. చటర్జీ, శ్రీ దేశాంగేలు హిందూకోడ్ బిల్లుకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరపవలచినప్పుడు అవి విరోధించబడ్డాయి.

మరి, మొన్న అన్ని లక్షల మంది జనాన్ని పార్లమెంటు వీధిలోకి ఎలా రానిచ్చారు? పార్లమెంటు వీధిలో లౌడ్‌స్పీకర్లు ఏర్పాటుచేయబడ్డాయి! ఒక షామియానా, ఒక వేదిక— మరి ఇంకేమి కావాలి? పరిస్థితి హోమ్ మంత్రి నరిగా అంచనా వేయలేదు. ప్రదర్శకులను ఢిల్లీ ప్రభుత్వం ఏరోదించలేకపోయింది. దీనికి ఇందుకు ప్రధాన బాధ్యత ఢిల్లీ ప్రభుత్వానిదే.

రోగికి బలవంతంగా మందు లివ్వవచ్చునా?

డాక్టరుతో ముఖ్యమంత్రి వాగ్వివాదం

హైదరాబాద్, నవంబరు 18— రోగికి ఇష్టం లేకుండా బలవంతంగా మందు తీయవచ్చునా అన్న విషయంపై నేడు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ముఖ్యమంత్రికి, కాబినెట్ మంత్రుడుగా వున్న ఒక డాక్టరుకు మధ్య వాగ్వివాదం జరిగింది.

నిరాహార దీక్ష చేస్తుండగా అస్పత్రికి తీసుకువెళ్ళి ఇంట్రావీనస్ ఇంజక్షన్ ఇవ్వబడిన శ్రీ ప్రవృత్తి శేషయ్యను గురించి ఈ ప్రస్తావన వచ్చింది.

శ్రీ శేషయ్య ఆరోగ్యంపై వైద్యుల నివేదికను ముఖ్యమంత్రి నేడు సభలో చదివారు.

శేషయ్య ఇష్టం లేకుండా బలవంతంగా ఆయనకు ఆహారం ఎందుకు ఇస్తున్నారు? అని సభలో అడిగారు.

రోగి అభిప్రాయానికి వ్యతిరేకంగా మందు ఇవ్వడం నేరం కాదా? అని ముఖ్యమంత్రిని డాక్టర్ బి. వి. ఎల్. నారాయణ్ అడిగారు.

ముఖ్యమంత్రి: అలా చేయవచ్చు. మీకు "లా" తెలియదు.

డాక్టర్ నారాయణ్: నేను డాక్టరును. నాకు రూల్సు తెలుసు. బహుశా మీ ప్రభుత్వం ఏది తలచుకుంటే అది చేయగలదు.

పెత్తందారు

"ఇహభోజనానికి లేస్తారా?"

"ఆదేంప్రశ్న? పిచ్చిప్రశ్న!"



"పిచ్చి ప్రశ్న"

"నేనేం నిరాహార దీక్ష చెయ్యడం లేదే?"

"హింసాయుత ఆందోళనలకు స్వస్తి చెప్పండి"

రాజకీయ పక్షాలకు కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ చావన్ విజ్ఞప్తి

న్యూ ఢిల్లీ, నవంబర్ 18—

హింసాయుత చర్యలకు దాటితేనే కాయకలాపాలను అనుమతించవలదని తాను కేంద్ర హోమ్ మంత్రిగా రాజకీయ పక్షాలకు విజ్ఞప్తిచేస్తున్నాను అని శ్రీ వై. బి. చావన్ నిన్న రాజ్యసభలో పేర్కొన్నారు.

విజ్ఞప్తిచేసిన వెంటనే శ్రీ భూపేష్‌గుప్త మాట్లాడుతూ, పోలీసులు వెంటనే స్పందిస్తున్నారు ఇట్టి వహకారం వాంఛించడం అవసరంగా వున్నదని అన్నారు.

శ్రీ చావన్: పోలీసులు వెంటనే స్పందించే ప్రశ్నలేదు. కొందరు తమ వీరవిహారాన్ని అనుమానించడం జరుగుతున్నది.

హింసాయుత చర్యలకు దిగినవక్షంలో దేశం పురోభివృద్ధిని సాధించలేదని, అందుచేత ప్రదర్శనలు నిర్వహించే పార్టీలు హింసాయుత చర్యలు జరగకుండా చూడవలసిన బాధ్యత వున్నదని శ్రీ చావన్ అన్నారు.

హింసాయుత చర్యలలో విశ్వాసం లేదని ప్రకటించడం సరిపోదని, రాజకీయ పక్షాలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని ఆయన అన్నారు.

మొన్న ఏడవ తేదీన ప్రదర్శకులు ఏ రాజకీయ పక్షం బాధ్యత వహించవలసి వుంటుంది అనే సమస్యను శ్రీ చావన్ ప్రస్తావించి, జనసంఘం ప్రధానమైన రాజకీయ పార్టీ అని అన్నారు, జనసంఘం తన బాధ్యత లేదని ప్రకటించగలదా అని ఆయన ప్రశ్నించారు.

పెరిగిన అమునత్రిలో 17 శవాలు వున్నట్లు జనసంఘం పక్షపాతి శ్రీ వాజ్‌పాయ్ చేసిన ఆరోపణను కేంద్ర హోం మంత్రి త్రోసిపుచ్చారు. నాలుగు మృత దేహాలు మాత్రం అనుమతికి తీసుకురావడం జరిగినదని ఆయన అన్నారు.

స్వామి రామేశ్వరానంద్ ప్రసంగం అనంతరం ప్రదర్శకులు చెప్పిపోయే హింసాయుత చర్యలకు ఒడిగట్టారని, స్వామి రామేశ్వరానంద్ జనసంఘం సభ్యులని శ్రీ చావన్ అన్నారు.

హింసాయుత చర్యలతో తమ కెట్టి ప్రమేయం లేదని శ్రీ వాజ్‌పాయ్ అన్నారు.

విదేశ దురాక్రమణ ప్రమాదంగురించి శ్రీ చావన్ హెచ్చరించారు. దేశంలో అశాంతం ప్రబలితే విదేశ దురాక్రమణదారులు తిరిగి దాడి చేయవచ్చునని ఆయన అన్నారు.

అంతర్జాతీయ వివాదాలు

బలప్రయోగం తగదని ఇండియా సూచన

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 18—అంతర్జాతీయ సంబంధాలలో బలప్రయోగానికిగాని, బెదరింపులకుగాని దిగవలదని ఇండియా నిన్న అన్ని దేశాలకు విజ్ఞప్తి చేసింది.

భారత ప్రతినిధి శ్రీ ఎ. ఎన్. హక్సర్ నిన్న జనరల్ అసెంబ్లీలో అంతర్జాతీయ సంబంధాలలో బెదరింపులను, బలప్రయోగాన్ని నిషేధించాలని, ప్రజల స్వయంనిర్ణయాధికారపు హక్కులను గుర్తించాలని కోరే తీర్మానంపై ప్రసంగిస్తూ ఇలా బలప్రయోగాన్ని నిషేధించాలన్న సూత్రం సమిష్టి ప్రణాళికలో కూడా వున్నదన్నారు.

దేశాలమధ్య సరిహద్దు ఉల్లంఘనలకు బలప్రయోగం కూడదని, అలా బలప్రయోగం వల్ల ఏర్పడే పరిస్థితిని ఇతర దేశాలు గుర్తించాలని ఇండియా భావిస్తున్నట్లు హక్సర్ చెప్పారు.

అంపే దురాక్రమణదారులు దురాక్రమణ ద్వారా సంపాదించినదాని ప్రయోజనాలను ఏ విధంగాను పొందరాదని ఆయన వివరించారు.

సరిహద్దు వివాదాలు శాంతియుతంగానే పరిష్కారం కావాలన్నారు.

సమితి జనరల్ అసెంబ్లీలో ఈ తీర్మానాన్ని ఇండియాతో సహా 13 దేశాలు ప్రతిపాదించాయి.

ఇటీవల అమెరికా, కాస్టారికాలు వేరొక తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

అయితే 13 రాజ్యాల తీర్మానం సమగ్రంగా వుందని భారత ప్రతినిధి చెప్పారు.

ప్రపంచ సుందరిగా ఇండియాకు చెందిన మిస్ ఫరియా ఎన్నిక

లండన్, నవంబర్ 18 — 1968 సంవత్సరపు ప్రపంచ సుందరిగా ఇండియాకు చెందిన మిస్ రీటా ఫరియా నిన్న రాత్రి ఇక్కడ ఎన్నికైనది.

ఆమె వైద్య విద్యార్థిని. ప్రపంచ సుందరిగా ఎన్నికైనందుకు ఆమెకు 2500 పౌండ్లు బహుమతి లభిస్తుంది.

ఈ పోటీలో 61 మంది పాల్గొన్నారు.

మిస్ ఫరియా వయస్సు 23 సంవత్సరాలు.

వైద్యవృత్తిలో జీవించాలన్నదే తన అభిలషణని ఫరియా చెప్పింది. చేపలు పట్టడం, ఈత, అటల పోటీలు ఆమెకు వరాలు, ఆమెకు ఇంగ్లీషు, ఫ్రెంచి భాషలు, రెండు భారతీయ భాషలు వచ్చు.

ఈ పోటీలో ద్వితీయ బహుమతిని యుగోస్లావియాకు చెందిన వికా మరినోవిక్ గెల్చుకున్నది. కమ్యూనిస్టు దేశానికి చెందిన వారు ఈ పోటీలో పాల్గొనడం ఇదే తొలిసారి.

గ్రీస్‌కు చెందిన ఇరవై ఏళ్ల కృతీయ బహుమతి, బెల్జియంకు చెందిన మర్లా సిమాన్ పైర్‌కు నాలుగవ బహుమతి లభించాయి.

అమెరికన్ సంస్థ సరఫరాచేసిన కొన్ని యంత్రాలు

తోషభాయిష్టంగా వున్నట్టు లోకసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 18 — ఇండియా పెట్రోలియం కార్పొరేషన్‌కు చెందిన పెట్రోకెమికల్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ కంపెనీ క్రమంగా నడిచేయని యంత్రాలను సరఫరా చేసినట్టు పెట్రోలియం, రసాయన పదార్థాల మంత్రి శ్రీ అలగేశన్ మొన్న లోకసభలో చెప్పారు.

పెక్కు ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ తోషభాయిష్టమైన ఆ యంత్రాలను అమెరికన్ సంస్థ మంచి యంత్రాలను తిరిగి సరఫరా చేస్తున్నారన్నారు.

కంట్రాక్టును పక్షపాతంగా అమలు జరపనందుకు ఆ అమెరికన్ సంస్థపై తర్యతీసుకొనరాదా అని అడుగగా ఆ విషయం పరిశీలించగలమని మంత్రి అన్నారు.

లోకసభలో శ్రీ త్యాగి వెల్లడించిన విశేషం

న్యూఢిల్లీ, నవంబర్ 18— కాంగ్రెసు నాయకుడు శ్రీ మహావీర్ త్యాగి నిన్న లోకసభలో మాట్లాడుతూ ఢిల్లీలో [illegible] నున్న తీరుపై ప్రదర్శన పక్షులు పేర్కొన్న [illegible] కేంద్ర హోంమంత్రి పరిశీలించాలని కోరారు. ప్రదర్శన పక్షులు చెబుతున్న వివరాలు తనను కలవరపరచినవని ఆయన అన్నారు.

శ్రీ త్యాగి మరొక కాంగ్రెసు సభ్యుని అనర్హతను గురించి సభలో ఈ సందర్భంలో వెల్లడించారు.

గోవధ నిషేధంకోసం ప్రదర్శన జరిగిన రోజున కలకత్తా తుపాకి కాల్పులు జరిపిన కర్ణాటక రాజ్యసభ సభ్యులయిన శ్రీ తోగేంద్రసింగ్ ఇంటిలో తిని దాచుకొనాలని కోరారని ఆయన వివరించారు.

వెంటనే పోలీసులు వచ్చి ఇళ్ళు సోదా చేయాలని కోరారని, కేసింగ్ ముందుగా పోలీసులు సోదా చేయడానికి నిరాకరించారని, తరువాత సోదా చేయడానికి సమ్మతించారని శ్రీ త్యాగి వివరించారు.

ఆ ఇంటిలో తలదాచుకొన్న ఇద్దరిని పోలీసులు కనుడీకి తీసుకొని, వారి వద్దనుంచి తపాకి మందును, పెట్రోల్‌ను స్వాధీనపరచుకొన్నారని శ్రీ త్యాగి వెల్లడించారు.

పార్లమెంటు సభ్యుల గౌరవ మర్యాదలను కాపాడడం వివయం లోను, నేరస్తులను పట్టుకొనడంలోను ఏకో ఒక పద్ధతి రూపొందించవలసిన అవసరకతను ఈ సందర్భం తెలియజేస్తున్నదని శ్రీ త్యాగి అన్నారు.

ఎలెక్షన్ కమిషనర్ పర్యవేక్షణలో గోవా ప్రజాభిప్రాయ సేకరణ

—రాజ్యసభలో ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 18—

గోవాలో ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి అవకాశం కల్పించే బిల్లును పార్లమెంట్ ప్రస్తుత సమావేశంలోనే ప్రతిపాదించదలచినట్టు నేడు రాజ్యసభలో హోం శాఖ ఉపమంత్రి శ్రీ వి. వి. శుక్లా తెలియజేశారు.

శ్రీ ఎ. డి. మణి అడిగిన ప్రశ్నకు శ్రీ శుక్లా సమాధానమిస్తూ బహుశా జనవరి మధ్యలో ప్రజాభిప్రాయ సేకరణ జరగవచ్చునన్నారు.

చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించదలచినట్లు ఆయన తెలియజేశారు.

విస్తృతీకరంగా ప్రజాభిప్రాయాన్ని సేకరించడం ప్రభుత్వోద్దేశమని ఆయన పేర్కొన్నారు.

కేంద్రం నుంచి పరిశీలకులను పంపవలసిన అవసరం వున్నట్టు తాము భావించడం లేదని ఆయన చెప్పారు.

ఈ విషయమై ప్రశ్నోత్తరాలు జరిగినప్పుడు హోం మంత్రి శ్రీ వై. బి. చావన్ సభలోనే వున్నారు. కాని గోవా సమస్యపై వచ్చిన ప్రశ్నలకు ఉపమంత్రి శ్రీ శుక్లా సమాధానమిచ్చారు.

ఈ వ్యవహారంపట్ల మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలు రెండు అనక్తి చూపుతున్న దృష్ట్యా గోవాలో ప్రజాభిప్రాయ సేకరణ కష్టసాధ్యంగా కొనసాగుతున్నదో, లేదో తెలుసుకోవడానికి వీలుగా ఆ రాష్ట్రాలకు ప్రభుత్వాలు ప్రతినిధులను పంపడానికి అనుమతించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదించగలదా అని శ్రీ మణి ప్రశ్నించారు.

ఈ వ్యవహారంలో ఏ రాష్ట్ర ప్రభుత్వానికైనా సంబంధం వున్నట్టు తాను భావించడం లేదని, ఇది గోవా ప్రజల సమస్య మాత్రమే నని శ్రీ శుక్లా జవాబు చెప్పారు.

శ్రీమతి తారాసింగ్ ప్రశ్నకు ఉపమంత్రి జవాబు చెబుతూ, తానున్న పార్లమెంటరీ ఎన్నికలకు సిద్ధంచేయబడిన వోటర్ల జాబితాలనే ప్రజాభిప్రాయ సేకరణలో కూడా ఉపయోగించనున్నట్టు తెలిపారు.

ప్రజాభిప్రాయ సేకరణకు ముందు గోవా మంత్రివర్గం రాజీనామా చేయగలదని ప్రభుత్వం భావిస్తున్నట్టు శ్రీ అర్. ఎస్. బాంకేర్‌కు ఉపమంత్రి చెప్పారు.

ఎన్నికలకు సంబంధించిన పథకాన్ని క్రమబద్ధం చేస్తూ ప్రజాభిప్రాయ సేకరణలో అనుసరించవలసిన గోవా ప్రజాభిప్రాయ సేకరణలో అనుసరించవలసినవి ఎలెక్షన్ కమిషన్ పరిశీలించి ఏ నిర్ణయాలు తీసుకుంటే వాటిని గౌరవించవలసి వుంటుందని శ్రీ శుక్లా సమాధానమిచ్చారు.

ఒక ప్రాంతం ఏ భాషాపరంగానికి చెందిందో అనే విషయమై వివాదం చెలరేగినప్పుడు ఇదే విధంగా ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తారా అని ప్రశ్నించగా, ప్రతి సమస్యను మంచిచెడ్డలనుబట్టి పరిష్కరించగలమని ఉప మంత్రి జవాబుచెప్పారు.

రాష్ట్రపతి ప్రసంగంపై శ్రీ లచ్చన్న వ్యాఖ్యలు: రికార్డులనుంచి తొలగింపు

హైదరాబాద్, నవంబర్ 18—రాజకీయ దృష్టాంతాలను గురించి రాష్ట్రపతి రాధాకృష్ణన్ చేసిన ప్రసంగంపై ఈ వారం అరణ్యంలో అసెంబ్లీలో ఆయన చేసిన అధ్యంతర కరమైన కొన్ని వ్యాఖ్యలను స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీగోకు లచ్చన్న నేడు ఉపసంహరించుకున్నారు.

ఆ వ్యాఖ్యలు రికార్డులనుంచి తొలగించాలని స్పీకరు కోరారు.

1968 జులైలోగా అణ్వస్త్రరహిత రాజ్యాల సభ—సమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 18—

అణ్వస్త్రాల వ్యాప్తి నిరోధాన్ని గురించి చర్చించడానికై అణ్వస్త్ర రహిత రాజ్యాల మహాసభ జరగాలని పాకిస్తాన్ ప్రతిపాదించిన తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నిన్న ఆమోదించింది.

ఈ మహాసభ 1968 వ సంవత్సరం జులైలోగా జరగాలని తీర్మానం పేర్కొన్నది.

తీర్మానానికి అనుకూలంగా 48 ఓట్లు వ్యతిరేకంగా ఒక ఓటు (ఇండియా) పడినవి. 59 దేశాలవారు ఓటు చేయలేదు. తటస్థ దేశాలలో పాల్గొనలేదు.

అసెంబ్లీ అధ్యక్షుడు ఒక సమావేశం సంప్రదించి నియమించాలని వచ్చే అసెంబ్లీ సమావేశంలో ఈ సంప్రదింపు గురించి తెలియజేయాలని తీర్మానం వివరించింది.

తీర్మానం ఆమోదించబడిన తర్వాత అసెంబ్లీ అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ పక్షాన మాట్లాడుతూ తాను వివిధ ప్రతినిధులతో సంప్రదించి ఈసారి అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోగా సన్నాహక సంప్రదింపు ప్రకటించగలనన్నారు.

భారత ప్రతినిధి శ్రీ బి. సి. త్రివేది తాము తీర్మానానికి వ్యతిరేకంగా ఓటుచేయడానికి గల కారణాలను వివరిస్తూ, పాకిస్తాన్ తీర్మానంలో అభూయిష్టంగాను, అవరణకు అపాదకమైనదిగాను వుందన్నారు.

పాకిస్తాన్ తీర్మానంలోని ఉపోద్ఘాతంలో గల కొన్ని భాగాలను ఇండియా, యుగోస్లావియాలు నిరసించాయి.

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య వాగ్వివాదం

అణ్వస్త్ర రహిత రాజ్యాల మహాసభ ఏర్పాటుకు సంబంధించిన తీర్మానంపై నిన్న సమితి జనరల్ అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఇండియా, పాకిస్తాన్‌లమధ్య కొంత వాగ్వివాదం రేగింది.

తీర్మానానికి ఇండియా వ్యతిరేకంగా ఓటు వేయడానికి గల కారణాలను శ్రీ బి. సి. త్రివేది వివరిస్తూ ఒకసారిఅయినా పాకిస్తాన్ పేరు ప్రస్తావించలేదు.

కాని చర్చ చివర పాకిస్తాన్ సమాధానమిస్తూ ఈ తీర్మానాన్ని పాకిస్తాన్ ప్రతిపాదించిన కారణంగా మాత్రమే ఇండియా దీనిని వ్యతిరేకిస్తున్నట్టు ఆరోపించింది.

అప్పుడు ఇండియా డిప్యూటీ శాశ్వత ప్రతినిధి శ్రీ బి. సి. మిశ్రా వేదిక పట్టగా పోట్లాడుతూ పాకిస్తాన్ పేరైనా ఎత్తలేదని అలాంటప్పుడు పాకిస్తాన్ అలా ఎందుకు పేర్కొనవలసి వచ్చిందని ప్రశ్నించారు.

లోగడ చాలా సార్లు పాకిస్తాన్‌తో కలసి ఇండియా ఓటు చేసినదని. ఇకముందు కూడా అలా చేయగలదని ఆయన చెబుతూ ద్రాంతి ప్రాతిపదికపైనే ఈ తీర్మానాన్ని ఇండియా వ్యతిరేకించలేదన్నారు.

అప్పుడు సదస్యుడు కలగజేసుకొని పాకిస్తాన్ ప్రతినిధికి అలా చేస్తేహక్కు కలదన్నారు.

శాసనసభ్యత్వానికి శ్రీ విమ్మా జగన్నాథం రాజీనామా

శ్రీకాకుళం, నవంబర్ 18—శ్రీకాకుళం జిల్లా స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు, శాసనసభ్యుడు శ్రీ విమ్మా జగన్నాథం తమ శాసనసభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు తెలియజేశారు.

ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళన సందర్భంలో తమ పార్టీ నాయకుడు శ్రీ జి. లక్ష్మణ్ సూచన మేరకు తాను రాజీనామా చేస్తున్నట్టు శ్రీ జగన్నాథం తెలియజేశారు.

టెలిగ్రామ్ ద్వారా ఈ విషయాన్ని స్పీకరుకు తెలియజేసినట్టు కూడా ఆయన వివరించారు.

అయూబ్ లండన్ రాక

లండన్, నవంబర్ 18 — అధికార హోదాలో బ్రిటన్‌లో పర్యటన జరిపేందుకు పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నిన్న ఇక్కడకు వచ్చారు.

వ్యయకర్తల చర్యకు 37 ఉపాధ్యాయ సంఘాలు రద్దు చేయాలన్న పిండికేట్ ప్రతిపాదనను నవంబర్ 17వ తేదీన అన్నామలై విశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్ ఆమోదించింది.

విదేశాలకు వెళ్లే విద్యార్థులకు సర్టిఫికెట్లు

డాక్టర్లు హెచ్చుఫీజు వసూలు చేస్తున్నట్టు రాజ్యసభలో ఫిర్యాదు

న్యూఢిల్లీ, నవంబర్ 18— విదేశాలలో ఉన్నత విద్యాభ్యాసానికై వెళ్ళే భారతీయ విద్యార్థులకు మెడికల్ సర్టిఫికెట్లు యివ్వడానికి డాక్టర్లు చాలా హెచ్చు ఫీజు వసూలు చేయడాన్ని గురించి మొన్న రాజ్యసభలో లేవనెత్తిన సమస్యను ప్రస్తావించారు.

శ్రీ ఎం. వి. కార్గరా ప్రశ్నకు ఆరోగ్య మంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ సమాధానమిస్తూ, ప్రభుత్వ వైద్యులు పరీక్ష చేయడానికి ఫీజు నిర్ణయించబడినదని, అయితే ప్రయివేటు డాక్టర్లు హెచ్చుగా వసూలు చేస్తున్నారని అన్నారు.

కొన్ని రాయబార కార్యాలయాలు తాము ఫీజులు మంజూరు చేయడానికి ముందు తాము సూచించిన పట్టికలోవి, వైద్యులలో ఎవరో ఒకరినుంచి సర్టిఫికెట్లు తెచ్చుకోవాలని కొరకున్నారని, దీనివల్ల ఆ డాక్టర్ల నుంచే సర్టిఫికెట్లు తెచ్చుకొనవలసి వస్తున్నదని. ఒక్కొక్క సందర్భంలో డాక్టర్లు మూడు రూపాయల వరకు కడా ఫీజు వసూలు చేస్తున్నారని సుశీలా నయ్యర్ అన్నారు.

రాయబార కార్యాలయాల వారు ప్రయివేటు డాక్టర్లకు తమ పట్టికలో యిస్తున్న హోదానే ప్రభుత్వ వైద్యులకు కూడా యిస్తే నివయమై చర్చలు జరపాలని తాము విదేశ మంత్రిత్వశాఖను కోరగలమని ఆమె అన్నారు.

తూర్పు పాకిస్తాన్ నుంచి వలస వచ్చిన వారికి పునరావాసం

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, నవంబర్ 18— తూర్పు పాకిస్తాన్ నుంచి వలసవచ్చిన కాందిశీకులకు స్థిరనివాసం కల్పించడానికి అవిలా బాధు జిల్లాలో 12 వేల ఎకరాల అటవీ భూమిని వినియోగానికి చేయడానికి జరుగుతున్న కృషి కొనసాగుతున్నదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

కాందిశీకులకు పునరావాసం కల్పించడానికి ఏర్పాటు చేయబడిన ఇతర వసతుల వివరాల గురించి కూడా ముఖ్యమంత్రి తెలియజేశారు. రామగుండం వద్ద జరుగుతున్న పథకంలో వేయి మంది కాందిశీకులకు పునరావాసం కల్పించే నిమిత్తం ఏర్పాటు చేసిన వసతులకు కేంద్ర ప్రభుత్వం రు. 64.91 లక్షలను మంజూరు చేసినట్టు చెప్పారు.

హరియానా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ గుప్త ఎన్నిక

చండీగఢ్, నవంబర్ 18—హరియానా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా నేడు మాజీ పార్లమెంట్ సభ్యుడు శ్రీ రామ్‌కిషన్ గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఈ పదవిని ఇంతవరకు నిర్వహించిన శ్రీ భగత్ దయాళ్ శర్మ ముఖ్యమంత్రి పదవిని స్వీకరించిన కారణంగా ఈ ఎన్నిక అవసరమైనది.

ఏడెన్‌లో బ్రిటిషు అధికారుల దమననీతి

సమితి ధర్మకర్తృత్వ సంఘంలో భారత ప్రతినిధి విరసన

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 18 — ఏడెన్‌లో బ్రిటిషు అధికారులు రాజకీయ ఖైదీల నుంచి కొమాదాలాన్ని రాబట్టడానికై అనుసరిస్తున్న క్రూరమైన విధానాలను నిన్న ఐక్యరాజ్య సమితి ధర్మకర్తృత్వ సంఘంలో ఇండియా ప్రతినిధి శ్రీ భగవత్‌ఝా ఆజాద్ విరసించారు.

ఈ సంఘం మూడు సాక్ష్యమిస్తిన దరఖాస్తు దారులలో బ్రిటిషు సభ అధికారుల అమానుష వర్తనలను గురించి వివరించినట్టు ఆయన పేర్కొన్నారు.

బ్రిటిషువారి పాలన క్రింద పెట్టు దర్జాలతో పాటు ఇండియా నలిగిపోయినదని, బ్రిటిషు అధికారులు ఎలాంటి కఠినమైన విధానాలను అవలంబిస్తారో తమకు తెలుసునని ఆజాద్ చెబుతూ, బ్రిటిషు అధికారుల చర్యలను తమ ప్రతినిధివర్గం నిరసిస్తున్నదన్నారు.

పత్రికా స్వాతంత్ర్యాన్ని హరించిన పాకిస్తాన్

ఇంటర్నేషనల్ ప్రెస్‌ఇన్‌స్టిట్యూట్ నిరసన

న్యూఢిల్లీ, నవంబర్ 18—

పత్రికా స్వాతంత్ర్యాన్ని, మానవ హక్కులను పాకిస్తాన్ ప్రభుత్వం పాటించకపోవడం విచారకరమని అంతర్జాతీయ పత్రికా వ్యవహారాల సంస్థ నేడు పేర్కొన్నది.

పాకిస్తాన్ రక్షణ నిబంధనలక్రింద జర్నలిస్టులపై పాక్ ప్రభుత్వం గైకొన్న చర్యలను ఈ సభవారు ఏకగ్రీవంగా ఖండించారు.

అరెస్టుచేసిన జర్నలిస్టులను విడుదలచేయాలని సభవారు కోరారు.

పత్రికా స్వాతంత్ర్యాన్ని, మానవ నిసాధారణ హక్కులను పాటించవలసిందిగా ప్రభుత్వాన్ని కూడా ఈ సభవారు నిమంత్రించారు.

ఈ సంస్థ సమావేశం నేడు ముగిసింది. అంతర్జాతీయ పత్రికా వ్యవహారాల సంస్థ 15వ జనరల్ అసెంబ్లీ సమావేశం నిన్న ఇక్కడ జరిగినప్పుడు ఇండియాలో పత్రికలకు గల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను పదుపుకు విదేశీయులు ప్రశంసించారు.

ఈ సమావేశంలో 18 దేశాలకు చెందిన పత్రికా సంపాదకులు, జర్నలిస్టులు వున్నారు.

ప్రభుత్వానికి, పత్రికలకు మధ్య వుండవలసిన సంబంధాలను గురించి వారు చర్చించారు.

లెబనాన్ ప్రతినిధి జార్జి నిటాల్ మాట్లాడుతూ, ఇండియాలో పత్రికలనుపరిపాలించేతీరును గురించి తమకు విపరీత రకాల అభిప్రాయాలుండేవని, అందుకు తాపీపడు క్షమాపణ కోరుతున్నానని అన్నారు.

చివర్న లభించిన ప్రభుత్వం అరికింపు చేసుకుంటున్నందుకు తాను అభినందిస్తున్నానన్నారు.

పత్రికలపై ప్రభుత్వం అజమాయిషీ వుండరాదని, అవసరమైన నిబంధనలను పత్రికలవారు తమకుతామే విధించుకోవలసిందిగా ఎంతో అభిప్రాయపడ్డారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన అబ్బీ ఇసేనే (ఇస్రా బుర్) మాట్లాడుతూ, ప్రభుత్వానికి, పత్రికలకు మధ్య వుండవలసిన సంబంధాలను గురించి చాలా సమస్యలు ఉత్పన్నమవుతున్నవన్నారు.

కొన్ని దేశాలలో సెన్సార్‌షిప్ వుండగా, మరికొన్నిచోట్ల పత్రికా స్వాతంత్ర్యంపై నోరుగా అజమాయిషీవున్నదని, అది నూనె ప్రింటు రేటుపెంపు తగ్గింపు, ప్రభుత్వ ప్రకటనలు యివ్వడంలో వివక్షత వంటి రూపాలలోవున్నదని అన్నారు.

ఇండియాలో వివిధ మంత్రిత్వ శాఖలు నిర్వహించే సమావేశాలకు విలేకరులు ఫోటోగ్రాఫర్లు హాజరుకావడం విషయమై కొన్ని నిబంధనలు విధిస్తూ ఇటీవల జారీఅయిన ఉత్తర్వులను ప్రాంక్ మొరేస్ విమర్శించాడు.

పోలీసులచే ఎం. పి. ల బసల సోదాలు

—లోకసభలో ప్రతిపక్ష సభ్యుల ఆరోపణ

న్యూఢిల్లీ, నవంబర్ 18—

పోలీసులు తమను, తమ కుటుంబాలను హింసిస్తున్నారని, అర్ధరాత్రి వేళలో తమ గృహాలను సోదాచేస్తున్నారని, స్త్రీలను బెదరిస్తున్నారని లోకసభలోని అతివాద, మితవాద కమ్యూనిస్టులు, ఎస్. ఎస్. పి. రిపబ్లికన్ పార్టీ సభ్యులు నిన్న ఆరోపించారు.

అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ స్పీకరుకు ఒక లేఖ వ్రాస్తూ ఆ రాత్రి తాను పార్లమెంట్ భవనంలో గడపడానికి అనుమతి కోరారు.

మొన్న రాత్రి 20,30 మంది పోలీసులు తన ఇంటికి వచ్చి ప్రతిగది సోదా చేశారని, వారికి అవసరమైన వ్యక్తి తను ఇంటిలో లేకని చెప్పినప్పటికీ వారు అన్ని గదులు సోదాచేశారని. పోలీసుల చర్యవల్ల తనకు మొన్న రాత్రి నిద్రలేదని శ్రీ గోపాలన్ పేర్కొన్నారు. ఈ రాత్రి ఏమి జరగనున్నదో తనకు తెలియకుండా ఇట్టి, తాను పార్లమెంటు భవనంలో ఈ రాత్రి గడపడానికి అనుమతి నివ్వవలసిందిగా కోరారు.

రిపబ్లికన్ పార్టీ సభ్యుడు శ్రీ బి. సి. మౌర్య ఒక లేఖ వ్రాస్తూ తాను పార్లమెంటులో వుండగా తన ఇల్లు సోదాచేయడానికి పోలీసులు వెళ్ళారని అన్నారు. తాను లేనప్పుడు ఇల్లు సోదాచేయడానికి తన భార్య అభ్యంతరం చెప్పినప్పటికీ వారు చేయలేదని శ్రీ మౌర్య ఆరోపించారు. ఈ సోదా చేయడానికి వారంటు కలదా అని తన భార్య ప్రశ్నించగా తన దగ్గర ఎట్టి వారంటు లేదని పోలీసు సూపరింటెండెంట్ చెప్పారని శ్రీ మౌర్య ఆరోపించారు.

తమ పార్టీకి హింసాయుత చర్యలో విశ్వాసం లేదని శ్రీ మౌర్య అన్నారు. పోలీసు సూపరింటెండెంట్ తన భార్యతో మాట్లాడిన తీరును కేంద్ర హోం మంత్రి అనుమతి వున్నపక్షంలో అది చాలా తీవ్ర విషయమని ఆయన అన్నారు.

కేంద్ర హోంమంత్రి అనుమతి లేని పక్షంలో ఆ పోలీసు అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఈ విషయం దర్యాప్తు జరపాలని ఆయన కోరారు.

ఎంతో ఆందోళనను ఆయన వ్యక్తపరుస్తూ పోలీసులు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి కలిగించే ప్రమాదకరమైన కాంగ్రెసు సరిహద్దులో తన కొన్ని విషయాలలో మెళకువగా వున్నదని జ్ఞప్తి చేశారు.

ఈ విషయం తాను స్వయంగా పరిశీలించగలనని శ్రీ చావన్ హామీ నిచ్చారు.

తన లేఖపై ఎట్టి తర్యతీసుకొన్నారు అని శ్రీ ఎ. కె. గోపాలన్ స్పీకరును ప్రశ్నించగా ఈ విషయం పరిశీలించవలసినదిగా కేంద్ర హోం మంత్రిని కోరవలసిందిగా స్పీకరు తెలిపారు.

పోలీసులు వేధిస్తున్నందువలన తాను ఇంటిలోనే అవకాశంలేదని శ్రీ గోపాలన్ అన్నారు. శ్రీ చావన్ బదులు చెబుతూ తన గృహంలో శ్రీ గోపాలన్ వుండవచ్చునని అన్నారు.

దానిపై శ్రీ గోపాలన్ తీవ్ర అభ్యంతరం తెలిపారు, తనకు ఆత్మగౌరవం వున్నదని, కలదాచుకొనడానికి అవకాశంకోరే నిద్రగా దిని కాదని శ్రీ గోపాలన్ అన్నారు.

ఆచార్య ఎన్. జి. రంగా కూడా హోం మంత్రి సమాధానానికి అభ్యంతరం తెలిపారు.

చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో వరికొన్ని మార్పులు

పీకింగ్, నవంబర్ 18 —చైనా కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకత్వంలో కొన్ని కొన్ని మార్పులు జరిగినట్టు నిన్న వెల్లడైనది.

అధిక ప్రణాళిక కర్తలకు పూర్వపు పార్టీ పొలిట్ బ్యూరో స్థానాలు మంజూరు చేయబడినట్టు తీర్పు వెలువడినట్టు పేర్కొన్నది.

దీనివల్ల స్థానాలు పొందిన కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి టింగ్ సియావోపింగ్‌ను తొలగించడంగాని లేదా పొలిట్ బ్యూరో స్థానాలు పదవ్యాన్ని విస్తరించడంగాని జరిగి వుండాలని పరిశీలకులు భావిస్తున్నారు.

పత్రికా స్వాతంత్ర్యాన్ని హరించిన పాకిస్తాన్

ఇంటర్నేషనల్ ప్రెస్‌ఇన్‌స్టిట్యూట్ నిరసన

న్యూఢిల్లీ, నవంబర్ 18—

పత్రికా స్వాతంత్ర్యాన్ని, మానవ హక్కులను పాకిస్తాన్ ప్రభుత్వం పాటించకపోవడం విచారకరమని అంతర్జాతీయ పత్రికా వ్యవహారాల సంస్థ నేడు పేర్కొన్నది.

పాకిస్తాన్ రక్షణ నిబంధనలక్రింద జర్నలిస్టులపై పాక్ ప్రభుత్వం గైకొన్న చర్యలను ఈ సభవారు ఏకగ్రీవంగా ఖండించారు.

అరెస్టుచేసిన జర్నలిస్టులను విడుదలచేయాలని సభవారు కోరారు.

పత్రికా స్వాతంత్ర్యాన్ని, మానవ నిసాధారణ హక్కులను పాటించవలసిందిగా ప్రభుత్వాన్ని కూడా ఈ సభవారు నిమంత్రించారు.

ఈ సంస్థ సమావేశం నేడు ముగిసింది. అంతర్జాతీయ పత్రికా వ్యవహారాల సంస్థ 15వ జనరల్ అసెంబ్లీ సమావేశం నిన్న ఇక్కడ జరిగినప్పుడు ఇండియాలో పత్రికలకు గల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను పదుపుకు విదేశీయులు ప్రశంసించారు.

ఈ సమావేశంలో 18 దేశాలకు చెందిన పత్రికా సంపాదకులు, జర్నలిస్టులు వున్నారు.

ప్రభుత్వానికి, పత్రికలకు మధ్య వుండవలసిన సంబంధాలను గురించి వారు చర్చించారు.

లెబనాన్ ప్రతినిధి జార్జి నిటాల్ మాట్లాడుతూ, ఇండియాలో పత్రికలనుపరిపాలించేతీరును గురించి తమకు విపరీత రకాల అభిప్రాయాలుండేవని, అందుకు తాపీపడు క్షమాపణ కోరుతున్నానని అన్నారు.

చివర్న లభించిన ప్రభుత్వం అరికింపు చ

కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

అయిష్టతతోగాని పెళ్ళడం తగదని కూడా ముఖ్యమంత్రి హెచ్చరించారు.

అస్తులకు నష్టం

ఆందోళన సందర్భంలో ఆస్తి నష్టాలను గురించి ప్రస్తావిస్తూ ఆస్తికి కొంతవరకు నష్టం వాటిల్లినదని, అయితే కొంతమంది ఈ నష్టాన్ని గొర్రె కొండలుగా చిత్రిస్తున్నారని ఆయన అన్నారు.

ఇది అరిక సమస్య అని చెబుతూ దీనితో రాజకీయాలను ముడిపెట్టారని, శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. తమది న్యాయమైన కోర్కెకాబట్టి అది నపరం కాకతప్పదని ముఖ్యమంత్రి ప్రకటించారు.

ఇటువంటి పరిస్థితులలో ఓర్మిని ప్రదర్శించడం ఒకవరమని, ఆవేశాలకు లోనై పోవడం అవివేకమని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

"రాష్ట్రాలమధ్య స్పర్థలు చెలరేగడం దురదృష్టకరం"

న్యాయమైన కోర్కెపై రాష్ట్రాల మధ్య స్పర్థలు చెలరేగడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

ప్రతిపక్ష సభ్యుల రాజీనామాలు

ప్రతిపక్ష సభ్యుల రాజీనామాలనుగురించి ప్రస్తావిస్తూ అసెంబ్లీ నిర్వహించవలసింది ఉక్కు ఫ్యాక్టరీ సమస్య మాత్రమేనా ఇతర సమస్యలేవీ లేవా? అని వారిని ప్రశ్నించారు. ప్రతిపక్ష సభ్యుల రాజీనామా చేసి అసెంబ్లీ నుంచి బయటకు వెళ్ళడానికి బదులు ఉక్కుఫ్యాక్టరీ పోరాటలో గల లక్ష్యంలను తొలగించడానికి వారు కృషిచేయాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

"ఎవరికీ భయపడబోను"

తాను ఒకరికి భయపడే వ్యక్తిని కానని ఆయన అన్నారు. "ఎవరో వెనుకే అరిచి పోయేవాడిని కాదు" అని ఆయన చెప్పారు. అయితే తనను ఇందుకు భిన్నంగా ఎంతో మంది చిత్రించడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

హిందీ ఆందోళనవంటి జాతీయ సమస్యల వల్ల రాష్ట్రప్రభుత్వం ఎలా వ్యవహరించవలసి ఉందో ఆయన వివరించారు. అల్పసంఖ్యాక భాషావర్గాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించినదని అయిష్టమన్నారు.

ఆంధ్రప్రదేశ్ పెద్ద రాష్ట్రాలకు దియ్యం వరకూ చేస్తున్నదని ఆయన అన్నారు. ఆయన తిరిగి రాజీనామాలను గురించి ప్రస్తావిస్తూ, మంత్రులంతా వరుసగా రాజీనామాచేసిన పక్షంలో ఏమి జరుగుతుంది? అని ఆయన ప్రశ్నించారు.

"కొండపై కోతి దిగి వస్తుందనుకొంటే భ్రమ" అని ఆయన అన్నారు.

నర్సారావుపేటలో సంఘటనలు

నర్సారావుపేటలో సంఘటనలను గురించి ఆయన ప్రస్తావిస్తూ పోలీసుల వహాయం చేయలేని పరిస్థితిలో వున్నప్పుడు సంఘ విద్రోహశక్తులు బుద్ధిలకు గురిఅవుతున్న ప్రజలు తమకు తామే వహాయం చేసుకొనాలని ఆయన అన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై తన కర్తవ్యాన్ని నిర్వహించడంలో ప్రభుత్వం ఎన్నడూ విపలంకాజాలదని ఆయనఅన్నారు.

"రాజీనామాల వల్ల ఏమీ సాధించజాలము"

రాజీనామాల వల్ల ఏమీ సాధించజాలమని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజల కోర్కెను నిర్లక్ష్యం చేయడం ఎవరికీ సాధ్యపడదు తాను గట్టిగా విశ్వసిస్తున్నానని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. అర్థిక సమస్యల పరిష్కారానికి హింసాయుత చర్యలకు దిగడం ప్రమాదకరమని ఆయన అన్నారు.

ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి

అందువల్ల ప్రతిపక్ష సభ్యులు తమ రాజీనామాల విషయమై పునఃపరిశీలించి సరైన నిర్ణయానికి వచ్చి అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావలసిందిగా ఆయన మరొకసారి విజ్ఞప్తిచేశారు.

రాష్ట్రంలోకొన్నిప్రాంతాలు అరాచకపర్యవసానాన్ని సృష్టించడానికి యత్నిస్తున్నవని, ఇట్టి పరిణామం నిర్దాక్షిణ్యంగా ప్రభుత్వం అణచివేయగలదని ఆయన హెచ్చరించారు. అరాచక శక్తులకే పైచేయి అయిన పక్షంలో క్రమబద్ధమైన సామాజిక వ్యవస్థ మనజాలదని పేర్కొంటూ ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

శ్రీ నాగిరెడ్డి ప్రసంగం

చర్చకు శ్రీ నాగిరెడ్డి అడ్డగంట సేపు సమాధానం చెప్పారు.

ఉక్కు ఫ్యాక్టరీ కోసం జరిగిన ఉద్యమానికి 15 సంవత్సరాల ఆంధ్ర చరిత్రలో కారణాలు గోచరిస్తాయని ఆయన అన్నారు. ఆ చరిత్రలో పేజీలుకొని ఈ ఉద్యమం శీఘ్రస్థాయికి చేరినదని ఆయన అన్నారు.

శ్రీ నాగిరెడ్డి ప్రసంగం తీవ్ర విమర్శనాత్మక ధోరణిలో కొనసాగినది.

రాష్ట్రంలో సాగిన ఆందోళనకు హింసాకాండకు, రక్తపాతానికి పూర్తి బాధ్యత ప్రభుత్వం స్వీకరించవలసి వుంటుందని అన్నారు.

ఇటీవల జరిగిన ఆందోళన కేవలం ఉక్కు ఫ్యాక్టరీ కోసం కాదని 15 సంవత్సరాలుగా ఆంధ్రకు జరిగిన అన్యాయాలకు నిరసనగా వ్యక్తమైన ప్రజల ఆందోళన అని ఆయన అన్నారు.

విశాఖలోని డ్రైడాక్ ఏమి అయినది?

విశాఖలో నెలకొల్పబడగలదని చెప్పిన డ్రైడాక్ ఏమి అయినది అని శ్రీ నాగిరెడ్డి ప్రశ్నించారు. ఆ పథకం అతీగతీ లేకుండా దేనిదారంగా మారైన ఇంజిన్ల పథకం మరొక రాష్ట్రానికి తరలిపోయినదని ఆయన అన్నారు.

మన రాష్ట్రంలో నెలకొల్పవలసిన ఎరువుల ఫ్యాక్టరీ గోరఖ్‌పూర్‌లో పెట్టారని, ఇలా ఎందుకు జరిగినదని ఆయన ప్రశ్నించారు.

ఇన్నాళ్ళుగా ఓర్పితో, ఆశతో వ్యవహరించిన ఆంధ్ర ప్రజలు, ఇప్పుడు వహనాన్ని కోల్పోయి ఆందోళనకు వచ్చారని ఆయన వివరించారు.

పోరాటం, ఆందోళన లేకుండా ఆంధ్ర ప్రజలకు ఏమి లభించలేదని, రాష్ట్రం కోసం, వందికొండ కోసంకూడా ఆందోళన జరగవలసి వచ్చినదని ఆయన అన్నారు

గత 15 సంవత్సరాలు ఓపికపట్టిన ప్రజలు ఇప్పుడు వహనం కోల్పోక తప్పలేదని శ్రీ నాగిరెడ్డి వక్కాణించారు.

శ్రీ నాగిరెడ్డి తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు.

"పోరాటం లేకుండా ఆంధ్రదేశం ఎప్పుడు ఏమీ సాధించుకొనలేదు. ఆంధ్ర రాష్ట్రానికి పోరాటం, వందికొండ ప్రాజెక్టుకు పోరాటం తప్పలేదు. మనము విద్యుచ్ఛక్తి సరఫరాలో అటడుగునవున్నాము. దానికి బాధ్యత రాష్ట్రప్రభుత్వానిదా? ప్రభుత్వం చేతకానితనంవల్ల కేంద్రం అప్పీళ్ళకోతలు పెడుతుంటే ప్రజలు ఎంతకాలం వహిస్తారు. కేంద్రంలో కూడా తమ పార్టీయే అధికారంలో వుండడంవల్ల వారి తప్పులు పరిష్కరించి కప్పిపుచ్చడం వల్ల ప్రభుత్వానికి పరిపాటియైనది.

"ఏపుణులు సంఘం వివేచిక అనంతరం, ఎంతో రసాభాస కొనసాగిన "నెల రోజుల లోనే నిర్ణయం ప్రకటించగలమని మంత్రి వృష్ణిస్థిరించిన అనంతరం తిరిగి మంత్రి వర్గ వహసంఘం ఏర్పాటు చేస్తున్నామని ప్రధాని చెబితే ముఖ్యమంత్రి ఎందుకు విరసించలేదు?

"అర్థిక ఇబ్బందులే మనకు హామీ ఇవ్వడానికి అడ్డువస్తే అర్థిక పరిస్థితి దినాళాకోగా వున్నదని గత సంవత్సరం కేంద్రానికి తెలియదా?

"లంబగోండి తనం ప్రదర్శించి, అవమర్యాద హెచ్చు పతనపాత ధోరణి పెరిగిపోయి మన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిమతాన్ని మన్నించి రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించలేక పోయింది. అందుకు ఈ అవిశ్వాస తీర్మానం" అని పేర్కొంటూ శ్రీ నాగిరెడ్డి తన ప్రసంగాన్ని ముగించారు.

ప్రతిపక్ష సభ్యుల రాజీనామాలు

(1 వ పేజీ తరువాయి)

వారు శ్రీ వంగేమాతరం రామచంద్రరావు, శ్రీ ఆర్. దేశాయిండేశు.

అసెంబ్లీలో మొత్తం సభ్యుల సంఖ్య 315 కాగా అందులో నాలుగు ఖాళీలున్నవి.

215 మంది కాంగ్రెసు సభ్యులు కాగా 82 మంది ప్రతిపక్ష సభ్యులు.

రాజీనామా కారణాల వివరణ

అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి రాజీనామా కారణాలను వివరిస్తూ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని ప్రస్తుతం గత మూడువారాలలో జరిగిన ఆందోళనను అణచివేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర దమనవిధిని అనుసరించిందని ఇందుకు తాము రాజీనామాద్వారా అసమ్మతి తెలుపుతున్నామని పత్రికాముఖంగా కేంద్ర ప్రభుత్వ నాయకులు విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పరుస్తామని వాగ్దానంచేసి నిలుపుకొనలేకపోయారని తెలిపారు.

"తమకు పూర్తి అధికారంగల రంగాలలో కూడా ఆర్థికాభివృద్ధి సాధనలో రాష్ట్ర ప్రభుత్వం గట్టిపర్యవసానం తీసుకొనలేకపోయింది. ధరల పెరుగుదలను నిరోధించలేకపోయింది. ఆహారధాన్యాల ధరల పెరుగుదలకు మధ్యదళారీగా ఆహార కార్పొరేషన్ ప్రవేశపెట్టిందని శ్రీ నాగిరెడ్డి పేర్కొన్నారు.

వీరు ఇంకా ఇలా తెలిపారు:"రాష్ట్రప్రభుత్వం బ్లాక్ మార్కెటీర్లు, లాభాలు తీసేవారు పన్ను ఎగవేతదారు ఇతర సంఘ విద్రోహులకు రక్షణఇస్తూ ప్రజాస్వామ్య సంప్రదాయాలను భగ్నం చేస్తున్నది. పౌర స్వాతంత్ర్యాలను హరించివేస్తున్నది. డి. ఐ. ఆర్. ప్రివెంటివ్ డిటెన్షన్‌వంటి శాసనాలను తన్నివ్రజాస్వామికప్రతిపక్షాలను ముఖ్యంగా కమ్యూనిస్టుపార్టీని అణచడానికివాడుతున్నది.

మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. వెంకటేశ్వర్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రను మోసం చేశాయని హింసాకాండకు, రక్తపాతానికి కారణమైనాయని అన్నారు. అధికారంలో ఉన్న నాయకులు చేసిన వాగ్దానాలు ఇంత ఘోరంగా ఈ విధంగా మోసగించి ఆయా సమస్యలు పరిష్కరించకపోవడం జరుగలేదని శ్రీ వెంకటేశ్వర్లు అన్నారు.

లోహియా అరెస్టుపై అందజేసిన సమాచారం

నిబంధనలకు తగినట్టులేదని లోకసభలో స్పీకర్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 18 — లోకసభ సభ్యుడు డాక్టర్ రామ మనోహర లోహియా అరెస్టుకు సంబంధించిన సమాచారాన్ని సభవారికి అందజేయడంలో అధికారులు నిబంధనలకు తగినట్టు వ్యవహరించలేదని స్పీకర్ శ్రీ హుకుంసింగ్ ఇన్న చెప్పారు.

ఈ సమస్యపై 45 నిమిషాలపాటు జరిగిన చర్చలో పలువురు ప్రతిపక్ష సభ్యులు ప్రసంగిస్తూ, లోహియాను అరెస్టుచేయడం అక్రమంగా జరిగినదని, ఇందుకు సంబంధించిన సమాచారాన్ని సభవారికి అందచేయడంలో అధికారులు నిబంధనలను పాటించలేదని విమర్శించారు.

చర్చ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులకు కాంగ్రెసు సభ్యులకు మధ్య కొంత తీవ్ర వాగ్వివాదం జరిగింది.

పిఎస్ పి సభ్యుడు శ్రీ ప్రయాగప్రసాద్ సభనుంచి వెళ్ళిపోవలసిందిగా స్పీకర్ ఆదేశించారు. మొదట్లో సభనుంచి వెళ్ళడానికి శ్రీ గుప్తా నిరాకరించారు.

శ్రీ నందా ఆరోపణపై ప్రధాని విస్మయం

అవినీతి నిర్మూలన ఉద్యమానికి తమ మద్దతు ఎప్పుడూ కలదని ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 17—

అవినీతి నిర్మూలనకై ప్రారంభించిన ఉద్యమానికి ప్రధాన మంత్రినుంచి పూర్తి మద్దతు లభించలేదని మాజీ హోంమంత్రి శ్రీ నందా ఆరోపించడం తమకు ఎంతో విస్మయాన్ని కల్గించినదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు పేర్కొన్నారు.

ఇటీవలి ఢిల్లీ సంఘటనలపై రాజ్యసభలో నేడు జరిగిన చర్చలో లోక్యం కల్గించుకొని, అవినీతి నిర్మూలన ఉద్యమంలో తాము శ్రీ నందాకు పూర్తి మద్దతు ఇచ్చామన్నారు. తమ సహకారం లభించకపోవడమనే ప్రశ్నే ఉత్పన్నం కాదన్నారు.

శ్రీ నందా చేసిన ప్రకటనలో లేవనీసిన అంశాలకు ప్రధాని తమ ప్రసంగాన్ని ఎక్కువగా వినియోగించారు. శ్రీ నందా వ్రాసిన లేఖ ప్రభుత్వంలో తీవ్ర అభిప్రాయ భేదాలున్నాయనే దురభిప్రాయాన్ని కల్గిస్తున్నదని అన్నారు.

హోంశాఖ కార్యదర్శిని మార్చే విషయమై తగు సహకారం లభించలేదన్న ఆరోపణను ప్రస్తావిస్తూ, శ్రీ నందా తమ ప్రకటనలో సువ్యవస్థితమైన కొన్ని సంప్రదాయాలనుంచి వైదొలగారని, ప్రభుత్వం చేసే అన్ని పనులకు మంత్రి బాధ్యత వహించవలసి ఉంటుంది, కాని అధికారికాదని పార్లమెంటు సీటిక మంచి ప్రభుత్వ అధికారిని విమర్శించడంలేక, పొగడటంవల్ల అయన వచ్చి సమాధానం చెప్పుటనే అవకాశం ఉండదని ప్రధాని అన్నారు.

ఎవరితో ఎవరు ఎలా వ్యవహరించారో నిర్ణయించవలసింది ప్రధాని అని శ్రీమతి గాంధి అన్నారు. ప్రధాని హోంమంత్రి నియోగాన్ని తర్వాత గతవారం ఢిల్లీలో జరిగిన సంఘటనలపై న్యాయవిచారణ జరపాలన్న ప్రతిపాదనను సభ త్రోసివుచ్చింది.

శ్రీ చవాన్ ప్రకటన

భారతదేశం అనైక్యంగా హింసాపర్యవసానాలకు కొట్టుమిట్టాడుతున్నదనేభావిప్రాయాన్ని రాజకీయ పక్షాలు సృష్టించరాదని శ్రీ చవాన్ హెచ్చరించారు. ఇట్టి పరిస్థితిని ఏర్పరచడం వల్ల శత్రువులు లాభపడతారన్నారు. తమ రాజకీయ ప్రయోజనాలకై ప్రతిపక్షాలు విద్యార్థులను వాడుకోవాలని శ్రీ చవాన్ సూచించారు.

ప్రతిపక్షాల విమర్శ

(1 వ పేజీ తరువాయి)

విద్యార్థవచేసే విద్యార్థి. రెక్కాడితేగాని డొక్కాడని పిరుపేద, ఉన్నత వర్గాలలోని వ్యాపారులు, ఆంధ్రప్రజలందరూ, అన్ని వర్గాలవారు సర్వస్వాన్ని త్యాగంచేసి బజారు లోకివచ్చి తమ అంతరాత్మలలోని ఆవేశాన్ని తెలపడం వెల్లడించారని శ్రీ విశ్వనాథం అన్నారు.

ప్రతిపక్షాల ఎన్నికల ఎత్తుగా అతి చులకగా తీసివేయడం ఈ ధోరణిలో వర్ణించడానికి ప్రయత్నించిన ప్రభుత్వ వక్తం మీద ఏవిధంగా ఇంకా విశ్వాసం వుంటుంది అని ఆయన ప్రశ్నించారు.

కేంద్రమంత్రి వర్గ ఉపసంఘం విషయమంగా దాని విసారణలు అనే పేరిట వార్తా పత్రికలలోని ప్రకటన దాని వంకటేశ అయన ఒక నాటకంగా అభివర్ణించారు.

ఉపసంఘం విసారణలు వచ్చినవని చెప్పిన 24 గంటలలో పరిస్థితి మారిపోయినదని ఆయన అన్నారు.

"గజమిధ్య పలాయనమిధ్య"

కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరును శ్రీ విశ్వనాథం నిరసిస్తూ గజమిధ్య పలాయనం మిధ్యవలె వున్నదని అన్నారు.

మారీచు, సుబాహులవలె ఇద్దరు కేంద్ర మంత్రులు ఇక్కడకు వచ్చారని ఆయన అన్నారు.

అన్యాయాలు, అక్రమాలపై తిరుగుబాటు

ఇంతకాలంగా ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయాలు, అక్రమాలు చూసి ఆంధ్రప్రజలు ఓర్మిని కోల్పోయి ఆందోళనకు దిగారని శ్రీ విశ్వనాథం అన్నారు.

అవమానాలను భరించలేక, తృణీకరణతో ప్రజలు ముందుకు వచ్చారు. "ఇదే అనుమతితో మీరు ఎందుకు ప్రతిస్పందించరు" అని ఆయన అన్నారు. ఆత్మాభిమానంతో రాజీనామా యివ్వాలని ఆయన సూచించారు.

"కేంద్ర మంత్రివర్గం ఉపసంఘం మాయలేడి"

మాయలేడి మోసం చేసినట్టుగా కేంద్ర మంత్రివర్గం ఉపసంఘం ఆంధ్రప్రజలను మోసంచేసినదని ఆయన అన్నారు.

ఆంధ్రజాతిని అవమానించినదని ఆయన పేర్కొన్నారు.

అరాజకానికి కారణం ఏమిటి?

ప్రజలో అరాజకం ప్రబలినదని ఆపాదించడం యదార్థం కాదని, యథార్థానికి తథ్యప్రజ అన్నారని "మీకోసి అరాజకం, అశాంతి నెలకల పెల్లుబుకి వ్యక్త మైయినది" అని ఆయన అన్నారు.

విశాఖలో ఉక్కు కర్మాగార స్థాపనకు కేంద్ర మంత్రి మండలి ఉపసంఘం అడిన నాటకంకల్ల ఆంధ్ర ప్రజలంతా తీవ్ర అవమానానికి గురైనారని గుర్తించాలని ప్రభుత్వంలో గలవారు కూడా పిగ్గిల్లి వైదొలగవలెనని విశ్వనాథం తమ ప్రసంగంలో కోరారు.

ఉక్కు కర్మాగార ఆందోళన ప్రతిపక్షాల చొరబాటు ఎన్నికల ఉద్యమంకాదని అధికారంతో మత్తిల్లిన కాంగ్రెసు ప్రజాహృదయ స్పందనను గ్రహించలేకపోవచ్చునని ప్రతిపక్షాలు గ్రహించగల్గుతున్నాయని కేంద్రం చేసిన ఈ మోసానికి కాంగ్రెసు సభ్యులు బానిసలుకావడం విచారంగా వున్నదని శ్రీ విశ్వనాథం అన్నారు. ఆంధ్రవారికి న్యాయమైన కోర్కెలను కేంద్రం ఎప్పుడూ తిరస్కరిస్తూనే వున్నదన్నారు. కేవలం ఇది ఉక్కు కర్మాగారం కోసం పాగిచిన ఆందోళన కాదని వీరు అన్నారు. నేడు అధికారంలో వున్న పక్షం కేవలం ప్రజాభిమానం వల్ల ఓట్లు సంపాదించడం లేదని తమ అధికారాన్ని వినియోగించి పోలీసు బలంద్వారా పర్మిట్లు, లైసెన్సులు ఇవ్వడంద్వారా సంపాదిస్తున్నదని శ్రీ విశ్వనాథం పేర్కొన్నారు. తమ పాలన వల్ల కలుగుతున్న అవస్థలు ఎట్టివో ఒకసారి ఆర్థవిరోధన చేసుకొనమని కోరారు.

"ప్రతిపక్షాలలో కుట్రదారులుంటారు. కుట్రదారులు లేనిదే కుట్ర జరగదు. ఉక్కు ఫ్యాక్టరీపై జరిగిన కుట్రలో కేంద్రం, రాష్ట్ర నాయకులు చేతులు కలిపారు. ఈ వ్యవహారంలో ఎవరు దోషులో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చెప్పరాదని" శ్రీ చెన్నారెడ్డి ప్రశ్నించారు. శ్రీ చెన్నారెడ్డి ప్రసంగానికి పలువురు ప్రతిపక్ష సభ్యులు హర్షధ్వానాలు చేయగా అధికార పక్షంవారు నిశ్శబ్దంగా విన్నారు.

ఉక్కు కర్మాగారంపై జరిగిన హింసాకాండలకు కారణులెవరో న్యాయవిచారణ జరిపించాలని శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు (కాంగ్రెసు) కోరారు. అభివృద్ధి ప్రతిపక్షవర్గాన్ని ఉక్కు ఫ్యాక్టరీ కొరకై ఢిల్లీకి పంపవచ్చని రాజీనామాల వల్ల ప్రయోజనంలేదని అన్నారు.

హోం మంత్రి ప్రసంగం

హోం మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ చర్చలో జోక్యం చేసుకొంటూ ఉక్కుఫ్యాక్టరీకోసం ఆందోళన సందర్భంలో రాష్ట్రంలో పోలీసులు అత్యంత ఓర్మితో వ్యవహరించారని ప్రకటించారు. పోలీసులు ధైర్యస్థయిర్యాలు కోల్పోడానికి దారితీసే వ్యాఖ్యలను చేయరాదని ఆయన సభవారికి విజ్ఞప్తి చేశారు. హింసాయుత చర్యలకు, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే ప్రయత్నాలకు ఏ ప్రభుత్వం సహించజాలదని, సహించబోదని ఆయన స్పష్టం చేశారు.

శాంతి భద్రతలను పరిరక్షించడంలో ప్రభుత్వం విఫలమైనప్పుడు మాత్రమే ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించాలని ఆయన అన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళన వందర్భంలో అరాచక శక్తులను అణచివేసిన ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ఎందుకు ప్రతిపాదించడమో తమకు అర్థంకాకపోయినదని ఆయన అన్నారు.

శ్రీ గిరిప్రసాద్ ప్రసంగం

ఇతర రాష్ట్రాల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఒక రాష్ట్రం ప్రయోజనాల మద్దతు కోసం ఈ ఆందోళన జరగలేదని మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎస్. గిరి ప్రసాద్ అన్నారు. దేశంలో ఉక్కు పాలు అవసరమని, అందువల్ల పెక్కు ఉక్కు ఫ్యాక్టరీలను నెలకొల్పవలసిన అవసరం కలదని ఆయన చెప్పారు.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆలస్యం లేక ఆపు ప్రణాళికలకు వాయిదా చేసిన పక్షంలో దాని నిర్మాణ వ్యయం పెరగగలదని ఆయన అన్నారు.

"శాంతి భద్రతలు కలవలేనాయని ప్రభుత్వం ప్రతిపక్షాల మీద రాళ్ళు రువ్వుతున్నది. శాంతి భద్రతల మధ్య ఏ సమస్య ఎవరూ సాధించలేరు. శాంతి, భద్రతలు కాపాడాలి, కాపాడాలి అంటూ సాంఘిక్యోద్యమాన్ని అణచలేక బ్రిటిష్ప్రభుత్వం వలనమైనది అలాగే నిజాం ప్రభుత్వం కూడా ఎలనమైనది. రేపు ఇందిరాగాంధి ప్రభుత్వం కూడా శాంతి భద్రతలు కాపాడలేక పోయిందన్న అంశంపైన రాజీనామా ఇవ్వవలసి వస్తుంది. బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వంకూడ అంతే".

శ్రీ పి. రాజగోపాలనాయుడు విమర్శ

స్వతంత్ర పార్టీకి చెందిన శ్రీ పి. రాజగోపాలనాయుడు మాట్లాడుతూ సేలంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కేంద్రం అంగీకరించిందన్న అభిప్రాయం ఏర్పడినదని అన్నారు. ప్రతిపక్షాలపై కాంగ్రెసు సభ్యులు చేసిన ఆరోపణలను ఆయన ఖండిస్తూ, ముఖ్యమంత్రి తాను మాటకన్నా అవకాశవాది వైఖరిని అవలంబించారని విమర్శించారు.

మంత్రివర్గం రాజీనామా చేయాలని కోరుతూ కర్నూలులో ఆంధ్ర మంత్రివర్గం పదిరోయిన తర్వాతనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిశీలించుకొనగలిగామని శ్రీ నాయుడు చెప్పారు.

అదే విధంగా మంత్రివర్గం రాజీనామా చేస్తే ఉక్కుఫ్యాక్టరీని సాధించుకొనగలమని ఆయన చెప్పారు. కాంగ్రెసుపార్టీ రెండు నాళ్ళకాలు వైఖరిని అవలంబిస్తున్నదని ఆయన విమర్శించారు.

నర్సారావుపేట సంఘటనను గురించి శ్రీ నాయుడు ప్రస్తావించి "శ్రీ వెంగళరెడ్డి పేలాది మంటితో స్నేహపూర్వకం చేశారని ఆరోపిస్తూ అయితే శాసనాలు దిక్కరిస్తున్నారు కాని మమల్ని అంటారు గాని, రాజబంధువులకు శాసనం లేదా?" అని ప్రశ్నించారు.

నర్సారావుపేటలో 144 వ సెక్షను ఎందుకు ప్రకటించలేదని ఆయన అడిగారు.

శ్రీ జి. వి. కొండయ్య ప్రసంగిస్తూ ప్రతిపక్షాలవారు ఆందోళనను తమ స్వప్రయోజనాలకు వినియోగించుకొన్నారని విమర్శించారు.

ఉక్కు ఫ్యాక్టరీ విషయంలో ముఖ్యమంత్రికి, కాంగ్రెసు పార్టికి కీర్తి ప్రతిష్ఠలు రాగలవేమోనని భయపడినప్పుడు ప్రతిపక్షాలవారు హింసాయుత చర్యలకు ఒడిగట్టారని ఆయన అన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన సమస్య వెనుక పెక్కు కుట్రలు కలవని ఆయన అన్నారు.

ప్రతిపక్షాల రాజీనామా చౌకబారు వ్రచారానికి ఉద్దేశించినట్టివని ఆయన వర్ణించారు.

శ్రీ బొప్పన హనుమంతరావు ప్రసంగం

రానున్న ఎన్నికలలో కాంగ్రెసు పార్టీకి అఖండ విజయాలలించడగదన్న శ్రీ బొప్పన హనుమంతరావు (కాంగ్రెసు) అన్నారు.

పరిపాలనను నిర్వహించే శక్తి సామర్థ్యాలు ప్రతిపక్షాలకు లేవనియన అన్నారు.

పార్లమెంటుపై ఇటీల ప్రతిపక్షాలు జరిపిన దాడి ప్రభుత్వంపై దాడి కాదని ప్రస్తుతం మనము అనువస్తున్న "జీవన విధానంపై" దాడి అని శ్రీ హనుమంతరావు అన్నారు.

రాష్ట్రం అయిదవ ఉక్కు ఫ్యాక్టరీకి పొందడం తథ్యమని ఆయ అన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీ కోసంఆందోళన విషయంలో ముఖ్యమంత్రిని ప్రతిపక్షాన్నీ బలపరచాలని ఆయన సూచించాడు.

రాజీనామాలు చేయడంల్ల ఎట్టి ప్రయోజనం పుడబోదని ఆయనఅన్నారు.

"స్టీల్ ప్రభుత్వాన్ని అణచివేయడానికి బలప్రయోగం"

బ్రిటన్‌కు జనరల్ అసెంబ్లీ విజ్ఞప్తి

న్యూయార్క్, నవంబరు 17—

రొడీషియాలో స్మిత్ తిరుగుబాటును అణచివేయడానికి బలప్రయోగం చేయాలని బ్రిటన్‌ను కోరుతూ ఆఫ్రో-ఆసియన్ రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీ నేడు ఆమోదించింది.

ఈ తీర్మానంపై వోటింగ్‌జరగకపూర్వం తమ మూడవను బహిరంగపరచలేదని వచ్చిన రాజ్యాలకు పెక్కుమంది ఆఫ్రికన్ ప్రతినిధులు చేసిన విజ్ఞప్తులు ఫలప్రదమైనాయి.

వచ్చిన రాజ్యాలలో అధికభాగం తీర్మానాన్ని సమర్థించడానికి వ్యతిరేకించాయి. బలప్రయోగం చేయాలన్న సూచనను అని తిరస్కరించాయి.

ఒక వారం రోజులక్రితం అసెంబ్లీ ధర్మకర్తృత్వసంఘం ఇట్టి మూడవనే అధికారపత్రాన్ని ఆమోదించినప్పుడు కూడా వచ్చిన రాజ్యాలు తమ ప్రాతికూల్యాన్ని వ్యక్తం చేశాయి.

వోటింగ్ చేతులు త్రేస్థితిపై జరిగింది. 89 దేశాలు అనుకూలంగా, రెండు దేశాలు వ్యతిరేకంగా వోటు చేశాయి. 17 దేశాలు వోటింగ్‌లో పాల్గొనలేదు.

అసెంబ్లీ ఆమోదించిన 53 రాజ్యాల తీర్మానం స్మిత్ ప్రభుత్వాన్ని కూల్చడానికి బలప్రయోగం పక్షేతంగా అవసరమైన ఇతర చర్యలను తీసికోవాలని బ్రిటన్‌ను అభ్యర్థిస్తున్నది.

పోర్చుగల్, దక్షిణాఫ్రికాలు తీర్మానానికి వ్యతిరేకంగా వోటు చేశాయి. స్మిత్ పాలన బలపడుతున్నందుకు ఈ రెండు దేశాలను తీర్మానం విరసిస్తున్నది.

బ్రిటన్, అమెరికా 15 సభ్య యూరప్ దేశాలు గైర్‌హాజరు, కారణంతో తీర్మానబలం తగ్గిపోయింది. బలప్రయోగం చేయడానికి అవకాశమిచ్చే నిబంధనను బలపరచడానికి అని వివరించాయి.

బ్రిటన్, అమెరికా 15 సభ్య యూరప్ దేశాలు గైర్‌హాజరు, కారణంతో తీర్మానబలం తగ్గిపోయింది. బలప్రయోగం చేయడానికి అవకాశమిచ్చే నిబంధనను బలపరచడానికి అని వివరించాయి.

సమితిలో పీకింగ్‌కు సభ్యత్వం సమస్య

రెండు చైనాలకు ప్రాతినిధ్యం కల్పించడానికి కెనడా యోచన

న్యూయార్క్, నవంబర్ 17 — ఐక్యరాజ్యసమితిలో కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వం ఇచ్చే విషయమై జనరల్ అసెంబ్లీ నేడు చర్చ ప్రారంభించింది. ఈ సందర్భంలో రెండు చైనాల సిద్ధాంతాన్ని పురస్కరించుకొని ప్రస్తుతం సభ్యత్వంవున్న పార్మోజాతోసాటు కమ్యూనిస్టు చైనాకుకూడ సభ్యత్వం కల్పించడానికి కెనడా యత్నిస్తున్నట్లు సి. టి. ఐ. ఏలేకరి వ్రాస్తున్నారు.

ఐక్యరాజ్యసమితిలో పీకింగ్‌కు సభ్యత్వం కల్పించి, పార్మోజాకు సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ పది దేశాలు లేగిదే ఒక తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదించాయి.

ఈ తీర్మానాన్ని అల్బేనియా, పాకిస్తాన్, రుమేనియా, సిరియాలు ప్రతిపాదించాయి. ఈ సభ్యత్వం సమస్య అత్యంత ప్రధానమైనది కాబట్టి దీనిపై నిర్ణయం గైర్‌హాజరుకాకి ఆసెంబ్లీలో మూడింట రెండువంతుల మెజారిటీ, అవసరమని పేర్కొంటూ అమెరికా, మరి 12 రాజ్యాలు గత సోమవారం ఒక తీర్మానం ప్రతిపాదించాయి, అమెరికా ప్రతిపాదించిన తీర్మానం ఆమోదించబడిన పక్షంలో సమితిలో, పీకింగ్‌కు సభ్యత్వం కల్పించడానికి మూడింట రెండువంతుల మెజారిటీ విధిగా కావలసి వుంటుంది.

పది రాజ్యాల ముసాయిదా జనరల్ అసెంబ్లీ ఆమోదాన్ని పొందేదీ లేదీ స్పష్టంకాగానే భద్రత సంఘంలో పీకింగ్‌కు సభ్యత్వ మివ్వడానికి, జనరల్

పశ్చిమ గోదావరిలో రోడ్ల మరమ్మతులకు 11½ లక్షల మంజూరు

—పరిషత్తు స్థాయీసంఘం తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) ఏలూరు, నవంబర్ 18—

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు ఆదివారం స్థాయీసంఘం కమిటీల సమావేశమై జిల్లా పరిషత్తు రోడ్ల మరమ్మతు నిమిత్తాలకు పదకొండున్నర లక్షల రూపాయల అంచనా ఖర్చును మంజూరు చేసింది.

జిల్లా పరిషత్తు రోడ్డును వక్కామెటల్ రోడ్డుగా చేసే ఉద్దేశ్యంతో, ఈ పనుల నిర్వహణకు అంచెల వారీ పథకాన్ని రూపొందించారు.

ఈ విషయంలో ప్రభుత్వం నుంచి గ్రాంటు రూపంలో నాలుగు లక్షల రూపాయల సహాయం లభించగలదనే ఆశాభావం వ్యక్తం చేయబడింది.

గ్రామీణ ప్రాంతాలలో మంచి నీటి వసతి సౌకర్యం కలిగించడానికి జిల్లాలోని వివిధ సమితుల మధ్య సమాన పంపకానికి ప్రభుత్వం ఇచ్చిన తొమ్మిది లక్షల రూపాయలను కేటాయించడం జరిగింది.

జీవిత బీమా సంస్థ గృహనిర్మాణం పథకం కింద, ఏర్పాటైన గృహనిర్మాణాలకు 26 వేల రూపాయల మేరకు అదనపు అంచనాలను కూడా మంజూరు చేసింది.

జీవిత బీమా సంస్థ జిల్లా పరిషత్తుకు 130 వేల రూపాయల బుణాన్ని ఇచ్చింది.

ఏడవ స్థాయీసంఘం కూడా సమావేశమై అనేకం అంశాలకు ఆమోదించింది.

జిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ శ్రీ రామలింగయ్య కూడా సమావేశానికి హాజరయ్యారు.

కుటుంబ నియంత్రణ ప్రత్యేక సంస్థ

కృష్ణా జిల్లాలో ప్రారంభం

బందరు, నవంబరు 18—కృష్ణాజిల్లాలో "జిల్లా కుటుంబ నియంత్రణ కేంద్రం" అనే పేరుగల కొత్తగా ఒక సంస్థ పదవ తేదీ నుంచి పని ప్రారంభించింది. కేంద్రం ఈ సంస్థకు అధ్యక్ష వహించనుంది. జిల్లా ఆరోగ్య శాఖాధికారి డాక్టరు టి. వెంకటేశ్వరరావు ఈ కేంద్రానికి అధికారిగా నియమితులయారు.

సంస్థ కార్యకలాపాలకు రెండు లక్షల రూపాయల మేరకు కేంద్రం కేటాయించినట్టు తెలుస్తున్నది. జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోను ప్రత్యేకంగా కుటుంబ నియంత్రణ విభాగం స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరిస్తుంది.

జిల్లాలోని సీతనగరం, మల్లేశ్వరం, గూడూరు, వెంట్రప్రగడ, మోటూరు, రుద్రపాక, నందిగామ, కైకలూరు, కంచికచర్ల విన్నవి పట్టణ కుటుంబనియంత్రణ కేంద్రాలను ప్రారంభిస్తాయి. ప్రతి కేంద్రంలోను ఒక డాక్టరు, ముగ్గురు హెల్త్ ఇన్స్పెక్టర్లు, అరుగురు అక్షరాలు పని చేస్తారు. ప్రతి కేంద్రంలోను ఒక లూప్ యూనిట్టు, నవకుటుంబ యూనిట్టు పని చేస్తుంది.

సామాన్య ప్రజలకు ఇతోధిక సేవలు

రొటేరియన్లకు గుంటూరులో శ్రీ రామాచార్ సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 18—సేవా తత్పరతను సామాన్య మానవులకు లాభించే పద్ధతిని రొటేరియనులు రూపొందించవలెనని రోటరీ జిల్లా గవర్నరు శ్రీ ఎస్. రామాచార్ మొన్న ఇక్కడ రోటరీ మహాసభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

తెనాలిలో రోటరీ సేవా సంస్థను స్థాపించనందున, నరసరావుపేటలో రోటరీ క్లబ్బును స్థాపించే ప్రయత్నాలను శ్రీ రామాచార్ వివరించారు.

రోటరీ క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ పి. వి. కరవిధిలోరావు సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ రామాచార్ సేవానిరతిని పురస్కరించుకొని, వృత్తిత్యాగ సంయమనికి, రోటరీ సంస్థ ఇచ్చినట్టి పాటుపడుతున్నందుకు శ్రీ రామాచార్ రచించుతూ క్లబ్బు బహుమతిని అందజేశారు.

దాం దారికల చిత్రకళా ప్రదర్శన పోటీల విజేతలకు రోటరీ గవర్నరు బహుమతులు అందజేశారు. శ్రీ వి. ఉమామహేశ్వరరావు శ్రీ రామాచార్‌కు పరిచయం చేశారు.

క్లబ్బు కార్యదర్శి శ్రీ రేకపల్లి సుబ్బారావు గుంటూరు రోటరీ సంస్థ నాలుగువేల రూపాయల విజయవాడ సిమెంటు రేకులను అగ్నిపీడితులకు అందచేసినదని. రెండు బస్సు షెల్టర్లు నిర్మించనున్నదని. విద్యాసేవకానాథ, విద్యార్థి ఉపయోగానికు లైబ్రరీని స్థాపించనున్నదని చెప్పారు.

రోటరీ అధ్యక్షులు శ్రీ పి. వి. నరసింహారావు ఉత్తమ సామాజిక సేవ చేసినందుకు డైరెక్టర్ శ్రీ అత్తోట సత్యనారాయణ క్లబ్బు తరపున బహుమతి అందజేశారు.

విజయవాడ మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాలు ఐకాయి

విజయవాడ, నవంబరు 18—విజయవాడ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అక్టోబర్ నెల జీతాలు నేటివరకు ముట్టలేదు. ఇదే పరిస్థితి ఈ సంవత్సరం ప్రారంభం నుంచి కొనసాగుతోందని తెలియవచ్చింది.

ఏటి జీతపు బిల్లు ప్రధాన కార్యదర్శి లగడపాటి మున్సిపల్ కార్యదర్శికి జీతాలు బట్వాడా విషయం విన్నవించగా ప్రతి నెలా అయిదవతేదీకే ఉపాధ్యాయులకు జీతాలు అందజేయగలమని. సెప్టెంబర్ నెలలో ప్రొసీడింగ్సు వచ్చినా వాస్తవికి యథాతథంగానే వున్నట్లు తెలియవచ్చింది.

ఉపాధ్యాయులకు పక్షాలలో జీతాలు చెల్లించలేని పరిస్థితికి మున్సిపాలిటీ పడిందని పక్షాలలో జీతాలు అందే ఏర్పాటు చేయాలనడం సిందిగా ముఖ్యమంత్రికి, స్థానిక సంస్థల శాఖామంత్రికి, తదితర విద్యాధికారులకు స్థానిక ఉపాధ్యాయుల సంఘ కార్యదర్శి పెద్దిగ్రాముల ద్వారా తెలియ వచ్చారు.

కర్నూలు, నవంబర్ 18— అహోబిల క్షేత్రంలోని వస్త్రాలయ అన్నవస్త్ర సంఘం సర్వప్రథమ వార్షికోత్సవం 21 వ తేదీన అళ్ళగడ్డ శ్రీ శంకరానంద ఆశ్రమంవద్ద జరుగుతుందని అధ్యక్షులు శ్రీ జంగాల చిన్నరామయ్య తెలియజేశారు.

కొత్త ఏజంట్లు

ది. 19-11-66 నుంచి ఈ దిగువ సుదర్శనించినవారు "ఆంధ్రజ్యోతి" దినపత్రికకు తమ స్వంతబాధ్యతపై విక్రయించుటకు మ్యాప్ ఏజంట్లుగా నియమితులైనారు.

M. రాధాబాయి — కోవూరు, నెల్లూరు జిల్లా

V. శేషగిరిరావు — అత్మకూరు, నెల్లూరు జిల్లా

P. శేషమ్మ — పూళ్ళ, పశ్చిమ గోదావరి జిల్లా

P. R. గౌరశంకర్ — చిత్తూరు, చిత్తూరు జిల్లా

K. రామకృష్ణారావు — పిఠాపురం, పశ్చిమ గోదావరి జిల్లా

టి. సత్యనారాయణ — రేపంగి, పశ్చిమ గోదావరి జిల్లా

సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రజ్యోతి"

హైదరాబాదులో మొన్న ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సహాయసంస్థ భవనానికి ప్రారంభోత్సవం చేసిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిని, ఈ సందర్భంలో ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేసిన మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిని చూడవచ్చు

గుంటూరు జిల్లా ఐ. ఎన్. టి. యు. సి.

నూతన కార్యవర్గం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 18—గుంటూరు జిల్లా జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రతినిధుల సమావేశ మొన్న ఇక్కడి జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో పట్టణ కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ జి. వి. పున్నయ్య కాత్రి అధ్యక్షత జరిగినది. సమావేశంలో ఈ కింది వారిని నూతన కార్యవర్గంగా ప్రకటించారు: ప్రెసిడెంటు: షేక్ హుసేన్, వైస్-ప్రెసిడెంట్లు: శ్రీ డి. సూర్యనారాయణ, శ్రీ ఎం. రామారావు, జనరల్ సెక్రటరీ: శ్రీ కాంద్రు అనిశేషయ్య, సెక్రటరీ: శ్రీ పరుచూరి వెంకటేశ్వర్లు, అర్గనైజింగ్ సెక్రటరీ: శ్రీ పి. హెచ్. వి. రామానుజాచారి, కోశాధికారి: శ్రీ బి. అయ్యారెడ్డి; మరికొందరు సభ్యులు.

తొలుత షేక్ హుసేన్ స్వాగతం చెప్పారు. ట్రేడ్ యూనియనుల పాత్ర మరుగుపరించి శ్రీ వెంగళరెడ్డి తిరుపతయ్య ప్రసంగించారు.

ఇకి అన్ పూర్ణ సమావేశమని, ఎన్నికలు జరగడానికి వీలులేదని శ్రీ వై. వరదరాజు వాదించారు.

లోగరవున్న కార్యవర్గంలోని శ్రీ హుసేన్ మినహా మరెవ్వరు ఈ సమావేశానికి హాజరు కాలేదని, కరపత్రంలో ప్రకటించిన స్థానిక కాంగ్రెస్ నాయకులు కూడా ఎవ్వరు రాకపోవడం గమనార్హమని భావించారు.

గుంటూరు జిల్లా ఐ. ఎన్. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ దేశాబత్తుల వెంకటరావు ఒక ప్రకటన చేస్తూ ఈ సమావేశంతో తమ కెట్టి సంబంధంలేదని, తమ కార్మికులకు ఎవ్వరు పాల్గొనవ లేదని అని చట్ట విరుద్ధమైనదని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్ల మహాసభ

విజయవాడలో 21వ తేదీన

విజయవాడ, నవంబరు 18—"ప్రభుత్వం ధాన్యం, బియ్యంధరలను సవరించి ప్రకటించినది ఈ కొత్త ధరలు మిల్లర్లకు చాలా నష్టదాయకంగా వున్నాయి. గతంలో ఇచ్చిన వర్కింగ్ మార్జిన్‌నుంచి క్వింటాలుకు రు 1.71లకు తగ్గించారు. ఇందువేత మిల్లర్లు ధాన్యం కొనుగోలు చేయడానికి అవకాశం లేకుండా పోయినది.

"ఈ విషయమై చర్చించడానికి ఈ నెల 21వ తేదీ ఉదయం పది గంటలకు విజయవాడలోని కృష్ణాజిల్లా రైస్, అయిల్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్ల మహాసభ జరుగుతుంది" అని ఆంధ్రప్రదేశ్ రైసుమిల్లర్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రోశయ్య ఒక ప్రకటనలో తెలియచేశారు.

అతి ముఖ్యమైన విషయాలపై ప్రముఖులైన చర్చలు జరుగుతాయి కనుక రాష్ట్రంలోని ప్రతి రైస్ మిల్లరు తప్పక మహాసభకు హాజరై తగు నిర్ణయాలు గైకొనవలసి కోర్తరవలసినదిగా అయన విజ్ఞప్తి చేశారు.

తవుతరం

మాజీ కరణం కాలధర్మం

విజయవాడ, నవంబర్ 18— కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా కపుతరం గ్రామ ప్రముఖులు శ్రీ తాళ్లూరి దశరథరామయ్య శనివారం 70వ యేట 10 వ తేదీన విజయవాడలోని తమ రెండవ కుమారుని ఇంట కాలధర్మం చెందారు.

శ్రీ దశరథరామయ్య 1963 వరకు కపుతరం కరణంగా పనిచేసి అందరి ప్రశంసలకు పాత్రులయారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

రాష్ట్రంలో పారిశుద్ధ్యం కార్యక్రమాల వైఫల్యం

కారణాల దర్యాప్తుకు సంఘం నియామకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, నవంబరు 18—

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని పట్టణాలు, తదితర ప్రాంతాలలో పారిశుద్ధ్యం నానాటికి అధ్వాన్నం అవుతున్నందున ప్రజలు పెక్కు దుర్భరమైన అంటువ్యాధులకు లోనుకావలసివస్తున్నది.

పురపాలక సంఘాలు, పంచాయతీలు పారిశుద్ధ్యానికి ఎంత డబ్బు కేటాయించి వ్యయం చేస్తున్నా పారిశుద్ధ్యం మెరుగు పడకపోగా అంటువ్యాధులకు మూలకారణం అవుతున్నదని ప్రభుత్వం గుర్తించి, అసలు మూలకారణాలను సమగ్రంగా తెలుసుకోడానికి రాష్ట్రస్థాయిలో ఒక ప్రత్యేక దర్యాప్తు సంఘాన్ని రాష్ట్ర ఆరోగ్యశాఖ రూపొందించి ఆ మేరకు ఈ ఉత్తర్వును అన్ని మునిసిపాలిటీలకు పంపుతూ ఆరో చేసినది.

స్థానిక పరిపాలన ప్రాంతీయ రిజైర్డు ఇన్స్పెక్టరు శ్రీ కె. వెంకట్రాజు పాల్గొన్నారు ఈ సంఘానికి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు బందరులో మునిసిపల్ హెల్త్ ఆఫీసరుగా వ్యవహరించి రిజైర్డు అయిన డాక్టరు బి. వి. గోపాలరావు బందరు మాజీ మునిసిపల్ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్మికుల సంఘం కార్యదర్శి శ్రీ కోళ్ళపర్తి నరసింహారావు, విజయవాడ కానూరు మునిసిపల్ డాక్టరు టి. వి. ఎస్. నరసింహారావు, హైదరాబాదుకు చెందిన శ్రీమతి కమునిసిపాలిటీ వత్యులుగా వ్యవహరిస్తారు.

సంఘం రాష్ట్రంలోని మునిసిపాలిటీలు, తదితర ప్రదేశాలు సర్వటించి, నివేదికను సిద్ధం చేసి, ప్రభుత్వానికి అందచేసేముందు రాష్ట్రంలోని పారిశుద్ధ్యం పరిస్థితి, ఇతర విభాగాలు, మునిసిపాలిటీల ఆర్థిక వనరులు, పారిశుద్ధ్యంలో ఇతోధిక కృషి జరిపే మార్గాలు, పౌరుల పిర్యాదుల పరిష్కారాలు తీరు, కార్యనిర్వహణలో చేయతగు మార్పులు, అధికారుల మధ్య, ప్రజల మధ్య సమైక్యభావం మొదలైన అనేక అంశాలను పరిశీలిస్తారు.

పరిషత్తుచే రైతులకు ప్రభుత్వం గ్రాంట్ల పంపకం

బందరు, నవంబరు 18— కృష్ణా జిల్లాలోని రైతులకు తోడ్పడేందుకు ప్రభుత్వం మంజూరుచేసిన గ్రాంటులలో జిల్లా పరిషత్తు తమ ఆధీనంలోవున్న 17 సమితులద్వారా రైతులకు అందచేసినది.

వ్యవసాయపు ఖర్చుల అప్పులకింద, ఆయిల్ ఇంజన్లకు, పంపు సెట్లకు రెండు లక్షల 16 వేలు, విత్తనాలకు రు 80 వేలు పంచారు. తక్కువ వడ్డీలకింద సమితుల ద్వారా ఎనిమిది లక్షల రూపాయలు రైతులకు అందచేశారు.

జిల్లాలోని మిర్చి పంటకు 1.324 టన్నులు, కూరగాయ పంటలకు వెయ్యి టన్నులు అమోనియం సల్ఫేట్ ఎరువులను సరఫరా చేశారు. మిర్చి పంటకు మరిన ఎరువుల సరఫరా చేయనున్నారు.

ఇటీవల జరిగిన భారీ వర్షాల వలన జిల్లాలోని అనేక ప్రాంతాలలో పంటలు పూర్తిగా దెబ్బతిన్నట్టు ఆయా తాలూకాల నుంచి సమాచారం చేరినది.

ఎల్ ఐ. సి. సిబ్బంది సమ్మె : 25 వ తేదీన

బందరు, నవంబరు 18— లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ బందరు డివిజనల్ ఆఫీసు ఆధీనంలో 23 శాఖలు ఆంధ్రరాష్ట్రంలోని కొంతభాగం పనిచేస్తున్నాయి. డివిజన్ అన్ని శాఖలలోను సుమారు 850 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ఈ నెల 25 వ తేదీన అఖిలభారతస్థాయి వ్యతిరేకంగా పూర్తిసమ్మె జరపడానికి సిబ్బంది సంఘాలు నిర్ణయించాయి. సిబ్బంది సత్యాలందరు సమ్మెలో పాల్గొంటారని తెలుస్తున్నది.

హైదరాబాద్, నవంబర్ 18— ఆంధ్రరాష్ట్ర మునిసిపల్ కార్మికుల సంఘం కార్యవర్గ సమావేశం విజయవాడ రామలింగేశ్వరపేటలో 20 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ కర్రి అప్పారావు ప్రకటించినది.

"విశాఖజిల్లాను తీవ్ర ప్రాంతంగా ప్రకటించాలి"

ప్రభుత్వానికి విజ్ఞప్తి

విశాఖపట్టణం, నవంబరు 18— విశాఖపట్టణంజిల్లా స్వతంత్ర పార్టీ కార్యవర్గ సమావేశం శ్రీ వి. వి. రమణ అధ్యక్షతను ఇటీవల చోడవరంలో జరిగింది.

ఉక్కు ఫ్యాక్టరీకోసం ఇటీవల జరిపిన శాంతియుత ఆందోళనకు అణచివేతను అభినందిస్తూ, ఈ సందర్భంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తోడ్పడ్డిస్తూ సీతగ్రీవంగా తీర్మానించారు.

ప్రజల ఆందోళనను అణచడానికి ప్రభుత్వం చేపట్టిన దమనకాండను వారు ఖండించారు.

జిల్లాలో వర్షాభావం వల్ల ఏర్పడిన పరిస్థితులు ఆందోళన వెలుబుచ్చుతూ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని, కరువు సహాయ కల్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

వ్యవసాయపు ఖర్చులు పెరిగిన దృష్ట్యా చక్కెర ఫ్యాక్టరీలకు ఎగుమతి చేసే చెరకు ధరకు టన్నుకు 60 రూపాయలను పెంచాలనికూడా ప్రభుత్వాన్ని కోరారు.

విశాఖజిల్లాలో ఎన్నికలకు స్వతంత్ర పార్టీ అభ్యర్థులు

విశాఖపట్టణం, నవంబర్ 18 — విశాఖజిల్లా స్వతంత్ర పార్టీ ఎలెక్షన్ కమిటి 13వ తేదీన చోడవరంలో సమావేశమై ఈ క్రింది అభ్యర్థులను రానున్న ఎన్నికలలో పోటీచేయడానికి వివిధ సామాజికవర్గాలకు మాచించింది.

గొంప: మంకర అప్పలనాయుడు ఎం ఎల్. ఎ) పరవీపట్నం: ఆర్. ఎల్. పాత్రుడు (ఎం. ఎల్. ఎ) చోడవరం: వి. పాలవిల్లి, చిటపిల్లి: పసల చోడయ్య పడాల్.

సింగరేణి కాలరీస్‌లో భద్రతావారోత్సవం

శ్రీరామ నవమి నాటికి పూర్తిచేయవలెనని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం, నవంబరు 18— వచ్చే శ్రీరామ నవమిలోపుగా గర్భాలయం, రామదాసు ధ్యానమందిరం నిర్మాణాలను పూర్తి చేయవలసిందిగా భద్రాచలంలోని ప్రముఖ వ్యక్తులు, దేవాలయాన్ని సందర్శించే పెలాది భక్తులు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి, శ్రీ పి.వి. నరసింహారావుకు, శ్రీ జి. నారాయణరెడ్డికి మెమొరాండాలను సమర్పించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి, కిమీ మనకు కడపటి శ్రీరామనవమి సందర్భంగా జరిగిన ప్రకటించిన సంగతిని గుర్తుకు తెచ్చారు.

ప్రస్తుతమున్న పరిస్థితులలో కొనసాగితే 1968 వ సంవత్సరంనాటికి కూడా ఏటివిర్మాణం పూర్తయ్యే సూచనలు లేవని ఈ మెమొరాండంలో పేర్కొన్నారు.

పవిత్రదేవాలయాన్ని సందర్శించే పేలాది యాత్రికులు మామూలుగా పూజలు, అభిషేకాలు చేయించుకోవడానికి వీలులేక పోతున్నదని వారు మెమొరాండంలో పేర్కొన్నారు. ధర్మాదాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి మాటలు చిన్న ప్రకారం నిర్మాణం పనిని పునరుద్ధరణ పంపం నుంచి ప్రభుత్వం తీసుకొని వత్వరమే నిర్మించాలని వారు విజ్ఞప్తి చేశారు.

కన్నమూరులో స్థాపించబడుతున్న టాగోర్ స్మారక పాఠశాల వచ్చే విద్యా సంవత్సరం నుంచి పనిచేయగలదని తెలుస్తున్నది.

బందరులో 144 వ సెక్షన్ పొడిగింపు

ఉక్కు ఫ్యాక్టరీ కోసం బి. టి. ఆ. విద్యార్థుల సమ్మె

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, నవంబరు 18 — విశాఖపట్నంలో అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన కోసం జరగుతున్న ఆందోళన సందర్భంగా స్థానిక ఆంధ్రజాతీయ కళాశాలలోని ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థులు 175 మంది సమ్మెను కొనసాగిస్తున్నారు.

అయితే, మూడు కళాశాలల విద్యార్థులు ఎనిమిది హైస్కూల్స్‌కు చెందిన విద్యార్థులు మామూలుగా తరగతులకు హాజరవుతున్నారు. పరిస్థితి ప్రశాంతంగానే వున్నది.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ కె. సత్యరాజ్ 144వ సెక్షన్‌ను నవంబర్ 21వ తేదీవరకు పొడిగించారు.

144వ సెక్షన్‌వల్లనే బాలల దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం జరిగే క్రీడోత్సవాలు ఈ సంవత్సరం జరవలేదట.

ఒంగోలులో ప్రశాంతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, నవంబర్ 18— విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపన ఉద్యమంలో భాగంగా ఇక్కడి కాలేజి విద్యార్థులు గత నెల 30 వ తేదీనుంచి సమ్మె చేశారు. ఈ సందర్భంగా ఈ నెల తొమ్మిది నుంచి 14 వ తేదీవరకు కాలేజీని మూసివేశారు.

15వ తేదీన పాలకవర్గంవారు కాలేజీని తిరిగి తెరవగా విద్యార్థులందరు హాజరయారు.

పట్టణంలో ప్రశాంతి పరిస్థితి నెలకొనివుంది.

గుంటూరు పాలిటెక్నిక్ విద్యార్థుల సమ్మె కొనసాగింపు

గుంటూరు, నవంబర్ 18— ఇక్కడి పాలిటెక్నిక్ విద్యార్థులు సమ్మెను విరవిడి కంగా కొనసాగిస్తున్నారు. ఉద్యమంలో పాల్గొనని కేంద్రంలోని ఆంధ్రమంత్రులు, ఎం. పి. లు, రాష్ట్రప్రభుత్వం రాజీనామా చేయవలెనని వారు కోరారు. ఉద్యమాన్ని కొనసాగించవలసివస్తే రాష్ట్రంలోని విద్యార్థి లందరికి వారు విజ్ఞప్తి చేశారు.

నంద్యాలలో వర్షం

పరిపైరుకు నష్టం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, నవంబరు 18— ఇటీవల ఇక్కడ తుపాను సందర్భంగా రెండు నాళ్ళు కురిసిన భారీ వర్షాలవల్ల మూడు వంతుల పరిపైరు పూర్తిగా పనిపోయినది.

ఇంకువలన, కనీసం వగం వంట అయినా చేతికి అందగలదనే నమ్మకం రైతులకు సన్నగిల్లినది.

ప్రస్తుతం వర్షం లేకపోయినప్పటికి ఆకాశం మేఘావృతమై వున్నది.

చతుర్థ ప్రణాళిక కాలంలో యాత్రి వృద్ధి పథకాలపై దాదాపు 1 67 కోట్ల రూపాయలను అర్థ చేయగలిగిన కాశ్మీర్ ప్రభుత్వం సంకల్పించినట్టు బొంబాయి వార్త

ఆకాశవాణి

ఆదివారం, నవంబర్ 20

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.45 సూక్తిముక్తావళి, 6.50 బహుళ ధరలు, 7.15 సంగీత కళలు, 7.30 అమరవాణి, 8.30 తొమ్మిదిన్లు, మ॥ 12.30 పి పాండురంగరాజు 1.00 రంగవల్లి, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 కుటుంబనియంత్రణ రూపకం, 6.05 వాద్యబృందం, 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, 6.30 వంటకాలు, 7.15 దీప, 7.30 పరస్పరవేదిక - సమస్యాపూరణం, 7.45 సుప్రసన్నాభ్యుతి ప్రపంచ-ప్రపంచం, 7.50 తరంగిణి-ఫిల్మ్ సంగీతం, 9.20 విరామ సంగీతం, 9.45 సంగీత కచేరీ.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని, 6.10 భక్తిరంజని, 6.45 సూక్తిముక్తావళి, 6.50 వాద్యగోష్ఠి, 7.15 సంగీతకళలు, 7.30 అమరవాణి, 7.45 లలిత సంగీతం, 8.30 సంగీతామృతం, మ॥ 1.00 రంగవల్లి, 1.40 చిత్రపట్టే, 2.00 సుగంధసంగీతం, 2.20 బాలవినోదం, 3.00 ప్రేమ వ్యూహం నాటిక, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 విజయవాడవలె, 6.25 ముఖ్య ప్రకటనలు, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.15 దీప, 7.30 సమస్యాపూరణం, 8.15 ఈ మామవు పాట, 8.20 నగరవాణి, 8.30 చిత్రసీమ, 10.15 జి. ఎస్. దంతాలే.

హైదరాబాద్ - బి

39.42 మీ (3355 కిలో సై)

ఉ॥ 6.00 హైదరాబాద్ ఎ వలె, మ॥ 12.30 పి. సోమేశ్వరరావు: వీణ, 1.00 హైదరాబాద్ ఎ వలె, 2.20 హైదరాబాద్ ఎ వలె, సా॥ 5.30 హైదరాబాద్ ఎ వలె, 7.15 హైదరాబాద్ ఎ వలె, 9.20 విరామసంగీతం, 9.45 పి. సోమేశ్వరరావు: వీణ.

మద్రాస్ - ఎ

416.7 మీ (720 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.40 బహుళ ధరలు, 6.55 వాద్యగోష్ఠి, 7.30 చిత్రగానం, 9.30 ఇల్కోయి వీణ, 10.30 మధురగీతం, మ॥ 12.00 కీర్తన మాల, 1.00 శారదా సుకుమారన్, 1.30 వాద్యగోష్ఠి, 1.45 చిత్రగానం, 3.00 శ్రోతలు కోరిన పాటలు, సా॥ 5.30 శారదగణేశన్: వీణ, 6.20 చిత్రగానం, 6.45 శారదా సుకుమారన్, 7.30 వ్యవసాయదారులకు, 8.15 రేడియో న్యూస్‌రీల్, 10.30 చిత్రగానం.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలో సై)

ఉ॥6.00 మద్రాస్ ఎ వలె, 7.30 మద్రాస్ ఎ వలె, 8.45 అటవిడుపు, మ॥ 2.00 హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం, సా॥ 6.20 స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు, 7.15 వాద్య సంగీతం, 7.30 గీతమాలిక 9.30 విరామ సంగీతం.

హైదరాబాద్

హైదరాబాద్, నవంబరు 18— శ్రీ కె. జయప్రకాష్‌నారాయణ అండ్ కంపెనీ వద్ద నేటి ధరవరలు ఈవిధంగా వున్నాయి. ఫోన్ నెం. 43939).

(ధరలు 100 కె. జి. లకు)

వరుసు	119.00 120.00
రంగులు	85.00 88.00
కుర్రకంబులు	80.00 82.00
సేవలు	105.00 113.00
మనుసులు	135.00 140.00
వగలు	148.00 155.00
పల్లి తులలు	75.00 80.00
కిల్లం	65.00 85.00
కిలులు	50.00 54.00
బరి	420.00 565.00
పంతపంతు	125.00 175.00
చిల్లిగడ్డలు	48.00 55.00
ఉమనులు	132.00 140.00
పువ్వులు (తెల్లవి)	180.00 220.00
పత్తిగింజలు	75.00 80.00
పెద్ద కందిపప్పు	117.00 119.00
చిన్న కందిపప్పు	108.00 113.00
పెరిపగనపప్పు	120.00 126.00
పనియాలు	190.00 200.00
ఇలాతిశాలు (కొత్తది)	108.00 134.00
ఇలాతి పలుకులు (పెద్దవి)	100.00 205.00
ఇలాతిపలుకులు (చిన్నవి)	112.00 145.00
తమదాలు	140.00 142.00
యినపప్పు	135.00 136.00

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)

శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిలు)

శ్రీశైలము ప్రాజెక్టు కాలని, కర్నూలు జిల్లా

టెండరు నోటీసు

నెం. 5/66-67

ఈ దిగువ నుదహరించిన పనులకుగాను సీలువేసిన టెండర్లు K-2 పారములో శ్రీశైలము ప్రాజెక్టు సూపరింటెండింగ్ యింజనీరు (సివిలు) వారిచే శ్రీశైలముప్రాజెక్టు కాలనీలో వారి కార్యాలయమునందు 13.12.66 వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు పుచ్చుకొనబడును.

పనుల సంఖ్య	పని పేరు	ధరావత్తు రూ.	టెండరు పారమముల ఖరీదు రూ.	కంట్రాక్టు కాలపరిమితి పై.
1.	శ్రీశైలము డాము పరిసరమున కృష్ణానదికి ఎడమ పార్శ్వమున నందు సర్క్యూటు హౌసు బేస్ మట్టము నుంచి నిర్మించుట	3,275/-	10.30	4 నెలలు

టెండరు పారములను అప్లికేషనులు సూపరింటెండింగ్ ఇంజనీరువారి పర్సనల్ అసిస్టెంటు, శ్రీశైలము ప్రాజెక్టు సర్కిలు (సివిలు) వారి వద్దకొనవలయును. టెండరు పారముల ఖరీదు శ్రీశైలము ప్రాజెక్టు టౌను షిప్‌లో ఎస్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిమీద డ్రాఫ్టుగా గాని (లేదా) హార్డ్‌కాపులో పబ్లిక్ ట్రెజరీలో P. W. II other Remittances శీర్షికకు క్రెడిట్ అఫ్ అకౌంట్సు శ్రీశైలము ప్రాజెక్టు పేర చెల్లించి పదకు బ్యాంకు డ్రాఫ్టు (లేదా) చలాన దాఖలుతో పంపకోవలయును. సగం పారముల ఖరీదు ఒకసారి కట్టిన తరువాత ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండరు పారములను అప్లికేషనులు 30.11.66 తేదీలోగా పంపుకోవలయును.

టెండరు ఫారములు ఆఫీసు పనివేళలు కాలములో 3.12.66 తేదీ తరువాత ఆఫీసు నందు దొరుకును. టెండరు పారములు బోనులో పంపబడవు.

మా: శ్రీశైలము ప్రాజెక్టు చీఫ్ యింజనీరువారి పేర రూ. 50,000/- విలువ ధరావత్తు చెల్లించిన కంట్రాక్టర్లు పై సవరించిన ధరావత్తు 2/5 వ వంతు వాపసు అనుమతించబడినది.

(సం) జె. రాజారావు
సూపరింటెండింగ్ యింజనీరు
(సివిలు) 11.1

రూకమారకం విలువ తగ్గిపు పలితం

ప్రయోజనదాయకంగా లేదని

మద్రాసు ఆంధ్ర ఛాంబర్‌లో గవర్నర్ కె. సి రెడ్డి వివరణ

మద్రాసు, నవంబరు 18 — మన దేశం గుమతులను పెంచ లేనంతే ముందు మన దేశంలోను, ఇతర దేశాలలోను ప్రస్తుతం కానవచ్చే వాణిజ్య, వ్యాపార అవకాశాలను జాగ్రత్తగా, జాగ్రత్తపడ్డమైన దృష్టితో పరిశీలి దవలెనని మధ్యప్రదేశ్ గవర్నర్ కె. సి. రెడ్డి మొదట ఇక్కడ ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారు ఏర్పాటుచేసిన సమావేశంలో గొప్పగా ఏర్పాటుచేసిన సమావేశంలో వ్యాపార అవకాశాలు శీర్షికతో ఛాంబర్ కృషిని శ్రీ రెడ్డి కొనియాడారు.

ప్రస్తుత ప్రణాళిక కాలంలో సమగ్రమైన పరిశ్రమ పాడి పరిశ్రమలేనంటే పారిశ్రమాభివృద్ధికి, వ్యాపారోత్పత్తికి మధ్యగల అవినాభావ సంబంధాన్ని గుర్తించవలెనని ఆయన పక్కాణించారు.

"ఉత్పత్తి సంవత్సరం" అయిన ఈ ఏడు ఎగుమతులను పెంచడానికి ఎన్నివిధాల ఎంత కృషి జరుగుతున్నా, ఇటీవల కొన్ని నెలలుగా రూకమారకం తగ్గింపు ఆయా దేశాలు ఏడు కూడా ఎగుమతులు పెరగడానికి బదులు కొన్ని సంప్రదాయక సరకుల విషయంలో తగ్గడమే కనబడుతున్నదని. ఈ పరిస్థితిని మనం గుర్తించవలెనంటే జాతి పాడుల దృష్టి జాతి పురోగతి సాధనకై కంకణబద్ధులు కావలెనన్నారు శ్రీ రెడ్డి.

ఛాంబర్ అధ్యక్షులు శ్రీ వి. జి. ఎస్. వి ప్రసాద్ గవర్నరు రెడ్డికి స్వాగతం పలుకుతూ తమ జీవితావసరాలకు సంబంధించిన మూడూ వస్తుల ధరలు, పరిశ్రమల ఉత్పత్తి సంబంధించిన వ్యయభారం పెరుగుతూండడం పేర్కొన్నారు.

నిత్యజీవితపర వస్తువుల ధరలను, ఎగుమతి సరకుల ధరలను తగ్గించి ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేయవలెనని శ్రీ ప్రసాద్ కోరి చారు.

తత్ఫలితంగా ప్రణాళికను అమలు పరుచడంలో వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు బాధ్యతల విషయమై శ్రీ ప్రసాద్ ప్రస్తావిస్తూ, ద్రవ్యం పెట్టుబడి విషయంలో ప్రభుత్వం తమ అత్యావశ్యకతలను లక్ష్యం వాస్తవిక దృష్టితో పరిశీలించి, మన శక్తికి అనుగుణంగా తగ్గించుకుంటే వినా ఇది సులభసాధ్యం కాదేమో నన్నారు.

శ్రీ రసిక్ లాల్ మెహతా వందన సమర్పణంతో సమావేశం ముగిసినది.

రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరికి కాకిరాయి సప్లయి

పట్నాయక్ మైన్స్‌తో కాంట్రాక్టుపై రాజ్యసభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, నవంబరు 18 — రూర్కెలా హిందుస్తాన్ స్టీల్ కంపెనీతో పట్నాయక్ మైన్స్, మరికొందు సంస్థలతో కాకిరాయి, మూడుగడిన వస్తువులకి కుదుర్చుకొన్న కాంట్రాక్టు విషయమై విన్న రాజ్యసభలో పెక్కు ప్రశ్నలు వచ్చినవి.

శ్రీ ఆర్. ఎస్. అంబేడ్కర్ తదితరులు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఉక్కుశాఖ మంత్రి శ్రీ టి.ఎన్. సింగ్ జవాబుచెబుతూ, ఈ సమయంలో ఉక్కుశాఖ మైనింగ్ ఇండస్ట్రియల్ అథారిటీమేనన్, తూర్పు ప్రాంతం మైనింగ్ అథారిటీమేనన్, ఇతర మైనింగ్ యజమానుల పెద్దమనుషులతో కొన్ని ఆత్యర్థవేళ వచ్చినట్టు తల్లడించారు.

అనేకాలు, లోహాల వాణిజ్య సంస్థల ద్వారా మంత్రి ఈ విషయం దృష్టిపెట్టి పరిశీలించి, మంత్రి జవాబు చెబుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమల పార్లమెంటరీ కమిటీ ప్రస్తుతం ఈ సమస్యను పరిశీలిస్తున్నదని అన్నారు.

తన అభిప్రాయాన్ని ఈ దశలో వెల్లడించడం సబబుగాదని తాను భావిస్తున్నానని మంత్రి అన్నారు.

పెండర్ల ద్వారాను, అనేకాలు, లోహ వాణిజ్య సంస్థ ద్వారా తయారుత్తులో ఇటి కంట్రాక్టులను కుదుర్చుకొనాలని నూచించగా, మంత్రి జవాబు చెబుతూ అనేకాలు, లోహవాణిజ్య సంస్థ ద్వారా కన్సల్టాంట్ స్వీకరణకు ఏర్పాటు చేసుకొనడం గురించి చర్చలు జరుగుతున్నవని అన్నారు.

కొల్లేటి పొంగు

పెక్కు గ్రామాలలో పైర్లు మునిగిపోయినట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఆకివీడు, నవంబరు 18 — గత పదిరోజులుగా పడుతున్న వర్షాల కారణంగా కొల్లేటి ప్రాంతంలో వున్న గ్రామాలకు చెందిన వంటలు పూర్తిగా పాడైపోయాయి. విద్యాపురం, చిన్నవల్లిపాడు, కొట్టాడ, చందిరివల్లిగూడెం, జంగంపాడు, దుంపగడప, తాడిపాడ, మందపాడు, చినకాపవరం, గుమ్మలూరు, మొదలైన గ్రామాలు వంట దెబ్బ తిన్నవి. కోతకు సిద్ధంగా వున్న వరి పంటలో పొలాలు మునగడం వలన కొల్లేటి ప్రాంతంలో వున్న రైతులు చాలా ఇక్కట్లకు లోనవుతున్నారు.

అహమ్మదాబాద్ మిల్లు యజమానుల సంఘం నవంబర్ 17వ తేదీన ఒక ప్రకటన చేస్తూ, ప్రతి కొరతగావున్న జపనీమిల్లులకు అస్సు పద్ధతిపై ప్రతి ని సప్లయి చేయడం సాధ్యం కాకపోవచ్చని తెలియజేసింది.

మద్రాసులోని ఆంధ్ర వాణిజ్య మండలి సమావేశంలో ప్రసంగిస్తున్న మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. సి రెడ్డి, మండలి అధ్యక్షులు శ్రీ వి జి ఎస్ వి. ప్రసాద్ లను చిత్రంలో చూడవచ్చు

క్రీడాభిరామం

రంజీట్రోఫీ మ్యాచ్:

ఆంధ్ర, కేరళ ప్రాంతాల మధ్య విజయవాడలో నేడే ప్రారంభం

విజయవాడ, నవంబర్ 18 — ఆంధ్ర, కేరళ జట్టులమధ్య జరగవున్న దక్షిణ మండలం రంజీట్రోఫీ పోటీ రేపు ఇక్కడ ప్రారంభమవుతుంది. ఈ పోటీ మూడు రోజులపాటు జరుగుతుంది.

కేరళ, ఆంధ్ర ఆటగాండ్రు ఇక్కడకు చేరుకొన్నారు.

ఈ క్రిందివారి మంచి ఆంధ్ర జట్టును ఎన్నిక చేస్తారు:

వి ఆర్. వటేల్ (కెప్టెన్), ఎం. శ్యామ్ (వైస్-కెప్టెన్), ఆర్. డి. గప్తా, వి. రామప్రసాద్, కె ప్రభాకర రామమూర్తి టి.వి. రమణ, వి. లక్ష్మణ్, కె. చంద్రశేఖరరావు, ఎన్. వెంకటరావు, ఎస్. వత్సదేవ్, వి.ఎన్. కర్ణబాలా, కె. శివప్ప, కె. సాయినాథరెడ్డి, ముపిమ్ విద్రిక్వే, ఎం. ఎం. హుస్సేన్, జానీ జకాక్.

ఘులాం అహ్మద్ ట్రోఫీ:

మద్రాసు జట్టుపై కేరళ జట్టు ఘన విజయం

హైదరాబాద్, నవంబర్ 18 — ఘులాం అహ్మద్ ట్రోఫికై ఇక్కడ జరుగుతున్న అంతర్ రాష్ట్రీయ దక్షిణ మండలం పాఠశాలల క్రికెట్ పోటీలో మైసూరు జట్టు మద్రాసు జట్టును 133 పరుగుల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకొన్నది. ఫైనల్ పోటీ ఈ నెల 19 20, 21 తేదీలలో ఇక్కడ లాల్ బహదూర్ స్టేడియంలో జరుగుతుంది.

మైసూరు జట్టు విరుద్ధ ఓటేలను హైదరాబాద్ జట్టుతో అడవలసి వున్నది.

నిన్న మూడవరోజున మద్రాసు జట్టులోని మీడియం పేస్ బౌలర్స్ ఎ. కె. సుబ్రహ్మణ్యం, విక్టర్ ఫెర్నాండెస్‌లు చక్కటి బౌలింగ్‌చేసి తమ జట్టు విజయం పొందడానికి ఎంతో కృషి చేశారు.

భోజన విరామం తర్వాత అయిదు వికెట్లు మైసూరుజట్టును రెండవ ఇన్నింగ్స్‌లో 110 పరుగులకే ఔట్ చేశారు.

అయితే మద్రాసుజట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 127 పరుగులకే ఆలౌట్ కాగా రెండవ ఇన్నింగ్స్‌లో 185 నిమిషాలకే 237 పరుగులు సాధించవలసి వున్నది. అయితే మద్రాసుజట్టు 120 నిమిషాలు ఆడి 99 పరుగులు మాత్రమే సాధించింది.

స్కోరు వివరాలు: మైసూరుజట్టు; 282 110 (చంద్ర ప్రభాకర్ 22, చంద్రశేఖర్ 30. విక్టర్ ఫెర్నాండెస్ 3.29. సుబ్రహ్మణ్యం 4-29),

మద్రాసుజట్టు; 185. 99 (శంకర్ 23 శంకరనారాయణ 31. నరసింహమూర్తి 3-17, చంద్రశేఖర్ 3.13)

దక్షిణమండలం రంజీట్రోఫీ

మద్రాసు, నవంబర్, 18— దక్షిణ మండలం రంజీట్రోఫీ మ్యాచ్ మద్రాసు, ఆంధ్ర జట్టుల మధ్య డిసెంబర్ 3, 4, 5 తేదీలలో చెన్నపురిలో జరుగుతుంది.

ఈ పోటీ అసలు నవంబర్ 5, 6, 7 తేదీలలో జరగవలసివున్నది. అయితే తుపాను కారణంగా రైళ్ళ రాకపోకలకు అంతరాయం కలిగి వాయిదా వేయడం జరిగింది.

హైదరాబాద్ జట్టు

హైదరాబాద్ నవంబర్ 18 — ఈ నెల 24 25, 26 తేదీలలో సిర్పూర్‌లో జరుగనున్న దక్షిణమండలం రంజీట్రోఫీలో కేరళ జట్టుపై ఆడవున్న హైదరాబాద్ జట్టును మొన్న ఇక్కడ ప్రకటించారు.

ఎం. ఎల్. జయసింహ హైదరాబాద్ జట్టుకు నాయకత్వం వహిస్తారు. ఈ క్రింది వారిమంచి జట్టును ఎన్నిక చేస్తారు.

అబ్బాస్ అలీబేగ్, వటోడీ, అబిద్ అలీ, వెంకటేశ్, సుందరం అలీబేగ్, మహేంద్ర కుమార్, వంతోష్ రెడ్డి, హాబీబ్ అహ్మద్, షహీద్‌యార్‌ఖాన్, గోవిందరాజ్, ప్రభాకర రాజు సుల్తాన్ వలీం, మజహర్ అలీబేగ్.

22వ తేదీన ఈ జట్టు హైదరాబాద్‌నుంచి బయలుదేరి సిర్పూర్ వెళుతుంది.

ఆసియా పోటీలకు ఇండియా హాకీ జట్టు

లక్ష్మణ్ నాయకత్వాన ఎన్నిక

జలంధర్, నవంబర్ 18—వచ్చే నెలలో బాంకాక్‌లో జరుగవున్న ఆసియా ఆటల పోటీలలోపాల్గొనే ఇండియా హాకీజట్టుకు సర్వీసెస్‌కు చెందిన శంకర్ లక్ష్మణ్ నాయకత్వం వహిస్తారు. ఈ కిందివారు జట్టులోవుంటారు.

గోల్‌కీపర్స్: శంకర్ లక్ష్మణ్ (సర్వీసెస్) జగదీప్ సింగ్ (యూనివర్సిటీ).

బ్యాక్స్: గుర్బక్స్ సింగ్ (బెంగాల్). ప్రీతిపాల్ సింగ్ (పంజాబ్), ధర్మసింగ్ (పంజాబ్).

హాఫ్స్: మొహిందర్‌లాల్ (రైల్వేస్) బల్బీర్ సింగ్ (సర్వీసెస్). హర్మిన్ సింగ్ (యూనివర్సిటీ) జగ్ దేవ్ సింగ్ (పంజాబ్) ఎ. ఫ్రాంక్ (రైల్వేస్).

ఫార్వర్డ్స్: బల్బీర్ సింగ్ (రైల్వేస్): బల్బీర్‌సింగ్ (పంజాబ్). వి. జె పీటర్ (సర్వీసెస్) హర్బిందర్ సింగ్ (రైల్వేస్) హరిపాల్ కౌశిక్ (సర్వీసెస్) ఇందర్‌సింగ్ రైల్వేస్). తర్సేమ్ సింగ్ (పంజాబ్). నోయెల్ బొబ్బో (సర్వీసెస్).

శ్రీ ఇందర్ మోహన్ మహాజన్ మనే జర్‌గాను, శ్రీ ఆర్. ఎఫ్. జంటర్ కోచ్‌గాను జట్టువెంట వుంటారు.

బందరులో రోడ్లు శిథిలమైనవైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, నవంబరు 18 — మొన్న జరిగిన భారీ వర్షాల వల్ల బందరులోని కొన్ని రోడ్లు పూర్తిగా పాడయిపోయాయి. ముఖ్యంగా పట్టాభి రామారావు భవనం ముందు నుంచి బీచ్‌కు వెళ్ళే రహదారి పరిస్థితి అధ్వాన్నంగావున్నది. అది ఇటీవలికి ప్రధానమైన రోడ్డు. దానిపై గుంటలు, గోతులు పడడం వల్ల వాహనాలు నడవడం చాలా కష్టంగా వున్నది.

ఇటీవలే ఇళ్ళ పంపులకని తాడు రోడ్డు పగలగొట్టి గొట్టాలను అమర్చి అగోతులను తిరిగి పూడ్చారు. భారీ వర్షాలకు అవన్నీ కొట్టుకుపోయిన కారణంగా మరల గోతులు పడిన రోడ్లు పొడుగునా బాట కలిగిస్తున్నాయి. ఈ రోడ్డును పిమ్ మెటలింగ్ రోడ్డు చేయవలసిందిగా ప్రభుత్వం డబ్బు మంజూరు చేసినా ఆ కార్యక్రమం ఇంతవరకు అమలుజరగలేదు.

దులీప్ ట్రోఫీ ఫైనల్ పోటీ ప్రారంభం

దక్షిణ మండలం జట్టుచే మూడు వికెట్లకు 71 పరుగులు

బొంబాయి, నవంబర్ 18— దక్షిణ మండలం, పశ్చిమ మండలం జట్లుల మధ్య నేడిక్కడ ప్రారంభమయిన దులీప్‌ట్రోఫీ ఫైనల్ పోటీలో నేడు భోజన విరామం సమయానికి దక్షిణ మండలం జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో మూడు వికెట్ల నష్టానికి 71 పరుగులు సాధించింది.

నాణెపు రోజులపాటు జరిగే ఈ పోటీలో దక్షిణ మండలం జట్టు టాస్ గెలిచి మొదట బ్యాటింగు ప్రారంభించింది.

ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ కుందేరన్ నాణెపు పరుగులు స్కోరులో వున్నప్పుడు రెండు పాస్టు అవుట్ కావలసింది. అప్పుడు మొత్తం పరుగులు ఎనిమిది మాత్రమే.

అర్ధగంటవరకు దక్షిణ మండలం జట్టు అతి కష్టంమీద ఎనిమిది పరుగులు సాధించగలిగింది. ఇంతలో ఫెర్నాండస్ విసిరిన బంతిని వర్దేగాయి పట్టడంతో బెలియప్ప అవుటయ్యాడు. తర్వాత రాజగోపాల్ ఎంతో త్రివంగా ఆడినా, అరగంటలోనే హర్బజన్‌తిని దేశాయి పట్టుకొనడంతో అవుటయ్యాడు.

తర్వాత వటోడీ వచ్చాడు. అప్పుడే బోర్డె బౌలింగు మార్చారు.

భోజన విరామంవరకూ వికెట్ కుందేరన్, జయసింహలు బ్యాట్ చేస్తున్నారు. కుందేరన్ 39 పరుగులతో ఆడు పోర్సు కూడావున్నాయి.

దక్షిణ మండలం జట్టు: ఎం. ఎల్. జయసింహ (కెప్టెన్) కుందేరన్. వటోడి అబిద్‌అలీ, మిర్జాపింగ్, బెలియప్ప. వెంకటరాఘవన్, రాజగోపాల్, చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం, ప్రసన్న. 18వ ఆటగాడు ఎస్.వి. ఎస్. మణి.

పశ్చిమ మండలం జట్టు బోర్డే (కెప్టెన్) ఇ జడేజా, వదూర్డి, వర్దేగాయి, హర్జిత్‌భోన్లే వడేకర్, సుహోల్, ఆర్.వి.దేశాయి ఫెర్నాండస్. గయక్వాడ్. 12వ ఆటగాడు: మోర్.

దక్షిణ మండలం జట్టులో కుందేరన్ 33 పరుగులతోను, జయసింహా అరు పరుగులతోను బ్యాట్ చేస్తున్నారు. బెలియప్ప వాడగు పరుగులతో, రాజగోపాల్ ఆరు పరుగులతో, వటోడీ 14 పరుగులతో అవుటయ్యారు. ఎక్స్‌ట్రాలు రెండు. మొత్తం మూడు వికెట్లకు 71 పరుగులు.

వికెట్ల పతనం: 1-3. 2-23. 3-56

బయ్యన్నగూడెంలో లారీ ప్రమాదం

కొయ్యలగూడెం, నవంబరు 18— ఇక్కడకు సమీపాన బయ్యన్నగూడెంలో వెడుతు లారీ డీకొనగా నాటకాల రాముడు అనే 75 సంవత్సరాలు వృద్ధునికి ప్రమాదం సంభవించినది. జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వం ఆసుపత్రిలో అతనిని చేర్చగా అక్కడ అతను మరణించాడు.

కొయ్యలగూడెం పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు సిబ్బందితో వెళ్ళి దర్యాప్తు జరిపినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు జరుగుతున్నది.

నంద్యాల – కడప బస్సు తపాలా సర్వీసు

నంద్యాల, నవంబరు 18— ఈ నెల 14 వ తేదీనుంచి నంద్యాలనుంచి కడపకు బస్సులద్వారా తపాలా సర్వీసును ప్రారంభించారు. ఇందువలన నంద్యాలనుంచి వయా గుంతకల్లు, కదప, చిట్టూరు, మదనాపల్లి తదితర ప్రాంతాలకు వెళ్ళే తపాలా ఒకరోజు ముందుగా చేరుతుంది. ఈ కృషికి ముఖ్యుడు పోస్టల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. వి. ఎల్. కాంతారావు ప్రశంసలు మన్నన పొందారు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao.

నెల్లూరు జిల్లాలోని సబ్సిడీల హాస్టల్స్‌కు గుర్తింపు రద్దు

కాంగ్రెసులోని విభేదాల ఫలితమని భావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, నవంబర్ 18— నెల్లూరు జిల్లాలో సబ్సిడీలు పొందుతున్న పదకొండు సాంఘిక సంక్షేమ హాస్టళ్ళకు గుర్తింపును ప్రభుత్వం ఉపసంహరించినట్టు ఇక్కడకు వచ్చిన ఉత్తర్వులు వచ్చాయి.

వీటిలో ఒక హాస్టల్‌లోనే జూన్ నుంచి 200 మంది విద్యార్థులు వుంటున్నారు. మిగిలినవికూడాదాదాపు 2,000మంది విద్యార్థులకు వసతి వసతిపాయాలు కల్పిస్తున్నవి. గుర్తింపు రద్దుచేస్తూ బోర్డింగ్ గ్రాంటు విడిచిపెట్టే సమయంలో వీటివన్నింటిని మూసివేయవలసి వస్తుంది.

వీటిలో ఏడు హాస్టళ్ళు వయోధ్యవర్గంలో ప్రముఖులైన కావనపల్లి శ్రీ అనంతరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆత్మకూరు తాలూకాలో వుండడం వల్ల ఈ ప్రభుత్వం ఉత్తర్వులు రాజకీయ ప్రాధాన్యం వున్నట్టు అనుకొంటున్నారు.

దీనివల్ల ఇబ్బంది కలిగిన విద్యార్థులకు అడోబాట కలగకపోతే సంస్థలో వసతి కల్పించడం ద్వారా ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించడానికి సూచనలు చేయవలసినదిగా కూడా ఈ ఉత్తర్వులో సూచించారు.

ప్రభుత్వం హాస్టళ్ళను తెరవడమే దీనికి ప్రత్యామ్నాయ మార్గమని, అయితే ఇది కార్యరూపాన్ని దరించడానికి చాలాకాలం పడుతుందని అంటున్నారు.

ఈ ఉత్తర్వులు చేరినమీదట జిల్లా పరిషత్తులో సాంఘిక సంక్షేమానికిచెందిన అదనపు స్థాయీసంఘం సభ్యులు ఏడుగురిలో ఆరుగురు దీనికి విరవన తెలిపారు.

విద్యా సంవత్సరం మధ్యలో ఇలాంటి పర్యవసానం రావడం అందోళనకరమని, ఇది పేద విద్యార్థులకు పెద్ద దెబ్బ అని వారు అన్నారు.

ఈ దెబ్బకు గురియైన హాస్టళ్ళలో అధికంగా కాంగ్రెసులోని వయోధ్య వర్గం సభ్యులు వదుపుచే ఈ ఉత్తర్వు వర్గ ప్రయోజనాల దృష్టితో చేయబడిందని వారు చెప్పారు. ఈ పదకొండు హాస్టళ్ళలో ఏడు ప్రముఖ వయోధ్య వర్గం నాయకుడు శ్రీ అనంత సంజీవరెడ్డిగారి స్వంత తాలూకాకు చెందినవట్టివని అన్నారు.

జిల్లా పరిషత్తు ప్రస్తుతపు చైర్మన్ వర్గ ప్రయోజనాలదృష్ట్యా వీటి గుర్తింపును ఉపసంహరించాలని సిఫారసు చేశారని ప్రతిజిల్లాపరిషత్తుగల వర్గకక్షలు కూడా దీనిలో ప్రతిబింబించాయని కూడా అనుకొంటున్నారు.

వర్గప్రయోజనాలతో పేద పిల్లలపట్ల ఈ విధంగా కక్షించడం ప్రభుత్వానికి పాడికాదని, ఈ హాస్టళ్ళ గుర్తింపును పునరుద్ధరించాలని అభ్యర్థించారు.

భూగర్భజల పరిశోధనలు

బందరు సమితిలో ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, నవంబరు 18—కృష్ణా జిల్లా బందరు పంచాయతీ సమితి వ్యవసాయరంగంలో భూగర్భ జల ఉపయోగాల ద్వారా అధికాహారోత్పత్తి సాధించే కార్యక్రమాలు చేపట్టినది. ఈ మేరకు భూగర్భ జల పరిశోధనలు సాగించినది. ఆంధ్ర విశ్వవిద్యాలయం భూగర్భ శాస్త్ర విభాగానికి చెందిన నిపుణులు ఈ పరిశోధనను ఇక్కడ నిర్వహిస్తున్నారు.

ఈ ప్రయోగం ద్వారా భూగర్భంలో విస్తృతమైన నీటిని వెలికిరప్పించి వ్యవసాయానికి సరఫరాచేసే పథకాలను రూపొందిస్తున్నారు

ఉప్పునీటిని మంచినీటిగా మార్చేవిధానం గురించి కూడా ఈడు చర్చలు సాగిస్తున్నారు.

బందరు సమితి అధ్యక్షులు శ్రీ బూరగడ్డ నిరంజనరావు అధ్యక్షతన ఈ పరిశోధన ప్రారంభమైనది పరిశోధన అనంతర ప్రయోజనాలు మేరకు పొందగలరని విశ్వసిస్తున్నారు

బందరులో ఆర్. టి సి. ఫోర్మన్ మృతి

బందరు, నవంబరు 18— బందరు ఆర్. టి. సి. డిపోకు చెందిన మెకానికల్ ఫోర్మన్ శ్రీ ఆర్. నాగభూషణం ఇటీవల హైదరాబాద్ ఆసుపత్రిలో మృతిచెందారు.

శ్రీ నాగభూషణం అధ్యక్షులుగా వ్యవహరించిన బందరు ఆర్. టి సి. డిపో శ్రీ వెంకటేశ్వర నాట్యమండలి సభ్యులు శ్రీ గొట్టిపాటి వెంకటసుబ్బారావు అధ్యక్షతన సమావేశమై శ్రీ నాగభూషణం మృతికి సంతాపం వెల్లడిస్తూ తీర్మానించారు. సంఘం అభివృద్ధికి అయిన చేసిన సేవను ప్రస్తుతించారు.

అచ్యుతరాయలు వర్ధంతి

మంగళగిరి, నవంబరు 18 — శ్రీ కలాబందుల అచ్యుతరాయల చతుర్థ వర్ధంతి నవంబర్ 20 వ తేదీ ఉదయం 9 గంటలకు రాజ్యసభ సభ్యులు, "ఆంధ్రజ్యోతి" సంపాదకులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమితి భవనంలో జరుగుతుందని మంగళగిరి పంచాయతీ సమితిఅధ్యక్షులు శ్రీ అన్నపరెడ్డి వెంకట్రామారెడ్డి తెలియచేశారు. డాక్టర్ జి.వి. కృష్ణరావు, శ్రీ యాతకుల చిర్రావూరు నాగభూషణబాబ్యులు, పి. అచ్యుతరామన్, నోలేటి దేవరశేఖర్మ ఉపన్యసిస్తారు.

ఎరువుల పరిశ్రమ అభివృద్ధికి కృషి

విదేశపు పెట్టుబడి లభించకపోయినా కొనసాగిస్తామని రాజ్యసభలో మంత్రి హామీ

న్యూఢిల్లీ, నవంబరు 18 —

త్రగినంత విదేశపు పెట్టుబడి లభించకపోయినప్పటికీ రసాయనపు ఎరువుల పరిశ్రమను అభివృద్ధి పరచడానికి తలపెట్టిన కార్యక్రమాన్ని కొనసాగించడానికే భారతప్రభుత్వం కృతనిశ్చయమై వున్నట్టు నేడు రాజ్యసభలో పెట్రోలియం, కెమికల్స్ శాఖ మంత్రి శ్రీ ఒ వి అళగేశన్ హామీ నిచ్చారు.

వ్యాయమైన ప్రాతిపదికపై తగినంత వాణిజ్య పరమైన చేకూరనివిధంలో మన విదేశమారక ద్రవ్యం వనరుల వినియోగించుకొని, పరిశ్రమాభివృద్ధి కృషిని విరాటంతంగా కొనసాగించి, దేశానికి పుష్కలంగా ఎరువులు లభించేటట్టు చూడగలమని శ్రీ అళగేశన్ ప్రకటించారు.

శ్రీ బి. బేహారీదాసు ప్రతిపాదించిన కాలింగ్ అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ. ఈ పరిశ్రమాభివృద్ధికి విదేశాలు చేయగల సహాయాన్ని స్వీకరించేటట్టు చూడడానికి ప్రయత్నం బ్యాంకి, లేదా విదేశపు కంపెనీలు సమకూర్చిన స్వతంత్రాలకు ప్రభుత్వం లొంగిపోయినదనడం నిజంకాదని విస్పష్టంగా ప్రకటించారు.

కొందరు విదేశఋణదాతలు కొరివివిరంగా లిక్విడ్ అమోనియా దిగుమతిపై మనము ఆధారపడే ప్రశ్న లేదని, దేశంలోనే కాకినాడలో లభించే అవకాశాలు వుండడమే ఇందుకు కారణమని, మనకు 700 టన్నుల సప్లై మిగులు వుండగలదని, దీన్ని ఎరువుల ఉత్పత్తికి వినియోగించగలమని మంత్రి స్పష్టంచేశారు.

గుంటూరు, నెల్లూరు జిల్లాలకు తుపాను ప్రమాదం

మద్రాసు వాతావరణ పరిశోధన కేంద్రం సూచన

మద్రాసు, నవంబర్ 18 — బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం నేటి ఉదయం తంబాపూత్ జిల్లాలోని వేదారణ్యానికి తూర్పుగా సుమారు 800 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై వున్నట్టు ఇక్కడ వాతావరణ పరిశోధన కేంద్రం జారీచేసిన ప్రత్యేక ప్రకటన తెల్పుతున్నది.

ఈ వాయుగుండం మరింత ఉధృతమై వాయవ్యదిశగా పయనించవచ్చునని ఆ ప్రకటన సూచిస్తున్నది.

నాగపట్నం, పంబన్ కోస్తా ప్రాంతాలలో ఇటీవలనే రెండుసార్లు తుపాను వచ్చి జనవనష్టంతో పాటు అపారమైన ఆస్తినష్టం కూడా కలిగింది.

ఈసారి ఏర్పడిన వాయుగుండం పరిశీలనగా రానున్న రెండు రోజులలో మద్రాసు కోస్తా జిల్లాలలో, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో భారీవర్షం పడవచ్చు.

ఆ ప్రాంతాలకు తుపాను దెబ్బ తగిలే సూచనలు కూడా కలవని అధికార ప్రకటన తెల్పుతున్నది.

కె. సి. రాఫిల్

ఇండియాలో పెద్ద లాటరీ. పెద్ద ప్రథమ బహుమతి ఇవ్వబడుతుంది.

23-8-1966 వ తేదీన జరిగిన డ్రాలో ప్రథమ బహుమతి రు. 1,30,000/- లను అరవిందకుమార్, తండ్రి కె. ఎస్. శ్రీనాథ్‌పవ, యాంటిబయాటిక్ ఫ్యాక్టరీ, ఋషికేష్ (ఉత్తర ప్రదేశ్) గెలుపొందారు.

ఇతర ప్రథమ బహుమతులు

రు	1,30,000	కె సుందరం	మధురై
రు	1,25,000	బి. కె విశ్వాస్	కలకత్తా-23
రు	1,25,000	శివ పిడి. సాహు	బొంగిర్
రు	1,25 000	ఎం. ఎస్. రావు	తెనాలి
రు	1,25 000	ఎస్. కె మిశ్రా	బర్నపూర్
రు	1,25,000	ఎస్. రాజీ సేన్	అలిపూర్దార్
రు	1,25 000	అమృతవల్లి	పెట్టూరుడాం
రు	1,25,000	నహదేవి	కలకత్తా-27
రు	1,25 000	మోతి పారయ్య	రాజాం
రు	1,25,000	మంగోం	మంచిర్యాల వి. రైల్వే
రు	1,20,000	రంజిత్ లోగన్	హుగ్రిజాన్ (అస్సాం)
రు	1,15,000	జిబన్ దత్త బెహరా	బర్హంపూర్ (గంజాం)
రు	1,15,000	ఆర్. ఎస్. సాహా	కలకత్తా-6

రు 1,00,000 ప్రతి ఒక్కరికి: ఎస్. బాలకృష్ణ పెట్టూరు, అలిమారాజీ హిరా నడియా, ఆర్. ఎస్. సర్కార్ క్రిష్ణనగర్, జి. మల్లికార్జునరావు గుంటూరు. కమ్ లేట్ రాజ్ రూపార్ (పంజాబ్), డాక్టర్. ఎల్. నారాయణ బారైటీ, కె. రామయ్య విజయవాడ, అజిత్ కర్మాకర్ బడ్జి బడ్జి మరియు తదితరులు

ఈసారి డ్రాలో లిస్టులో మీ పేరు ఉండవచ్చునేమో ఎవరికితెలుసు

ఒక్కటి టిక్కెటు వెలరు 1/- 14 టికెట్లు రూ 10/-

మీ అంతట మీరుగాని లేదా మా ఏజంటు ద్వారాగాని డబ్బు పంపండి.

ముగింపు తేదీ పొడిగింపబడినది. 12-12-1966

డ్రా తేదీమాత్రం మార్పులేదు. 31-12-1966

ఇది దివ్యమయిన ఈ సంవత్సరపు ఆఖరి డ్రా కె. సి. చారిటీస్ ఫండ్ లాటరీ, బర్హంపూర్ (గంజాం) ఒరిస్సా. (ఒరిస్సా ప్రభుత్వంచే అధికారం పొందినది.)

Model: Courtesy, Air-India

సల్వార్ కమీజ్ ఎంత ఆకర్షణీయతను తెస్తుంది!

దానిని తయారు చేసుకునేందుకు, వివిధ రంగులు, ప్రింట్లు గల ఆకర్షణీయమైన బోంబే డైయింగ్ బట్టలు — పాప్లిన్, 'టెరీన్'/కాటన్, లాన్ మొదలైనవి లభిస్తాయి. బోంబే డైయింగ్ బట్టలతో తయారైన సల్వార్ కమీజ్ ధరిస్తే, అన్ని సందర్భాలలోను అందరి దృష్టి మీ మీదే కేంద్రీకరిస్తుంది!

బోంబే డైయింగ్

డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ కిషన్‌చంద్ చెల్లారాం (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, 8/4, గోడౌన్ స్ట్రీట్, మద్రాసు-1

JWT-BD-3310

ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్ల మహాసభ

విజయవాడలో 21 వ తేదీన

స్థలము: కృష్ణాజిల్లా రైస్ & ఆయిల్ మిల్లర్స్ అసోసియేషన్, విజయవాడ.
సమయము: నవంబరు 21 ఉదయం 10 గంటలకు.

చర్చనీయ అంశాలు:

1. ప్రభుత్వము ఇటీవల నిర్వహించి ప్రకటించిన చట్టము, నియమాల ధరలు - వాటి వలన మిల్లర్లకు కలుగబోయే నష్ట నష్టములు.
2. అకాల వర్షముల వలన నియమాలో పెద్దు నూకలు రంగల ప్రమాదము వచ్చింది. ఈ సందర్భములో ప్రభుత్వమునకు చేయవల్సిన సూచనలు వగైరా ముఖ్య విషయములు.

అతి ముఖ్యమైన పై విషయములపై చర్చలు జరుగును. గనుక సభ్యులు లోని ప్రతి రైస్ మిల్లరు దీనినే ఆహ్వాన